
# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

బుధవారం 18, అక్టోబర్ 2023 16 పేజీలు

2 లో..

షోలాపూర్‌లాగా సిరిసిల్లను తీర్చిదిద్దుతాం

చేనేత కార్మికుల కన్నీళ్లు తుడ్చిన గొప్ప పథకం బతుకమ్మ చీరలు

స్వరాష్ట్రంలో ఎండకాలంలో మత్తడి దూకుతున్న ఎగువ మానేరు

బిఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, సిఎం కేసీఆర్

రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రజా ఆశీర్వాద సభ

## కలలో ఊహించని అభివృద్ధి సిరిసిల్లలో జరిగింది

**సిరిసిల్ల బ్యూరో, అక్టోబర్ 17, ప్రభాతవార్త :** కలలో కూడ ఊహించని విధంగా సిరిసిల్లలో అభివృద్ధి జరిగిందని, మంచి నాయకుడు కేటిఆర్ ఇక్కడున్నాడని, భారీ మెజారిటీతో గెలిపించాలని బిఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో మంగళవారం ప్రజా ఆశీర్వాద సభ నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ సంఖ్యలో తరలివచ్చిన ప్రజలను ఉద్దేశించి సిఎం కేసీఆర్ మాట్లాడుతూ సిరిసిల్లకు కేటిఆర్ ఎమ్మెల్యేగా కావడం ఇక్కడి ప్రజలు అదృష్టవంతులన్నారు.

## చారిత్రక నగరం కరీంనగరం



2లో...

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** చారిత్రక నగరం కరీంనగరం అని, ఉద్యమాలకు పెట్టింది పేరు ఈ గడ్డ అని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. మంగళవారం కరీంనగర్‌లో మంత్రి గంగుల ప్రెస్‌మీట్ నిర్వహించారు.

అభివృద్ధి కొనసాగాలంటే కేసీఆర్‌ను గెలిపించాలి

4వ సారి బరిలో దిగుతున్న నన్ను ఆశీర్వదించండి

బొమ్మకల్ హనుమాన్ టెంపుల్ నుండి ప్రచారం ప్రారంభిస్తా

ఈటల చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదు

రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్

## శాంతి భద్రతల దృష్ట్యా ప్రజలకు పోలీసులు అందుబాటులో ఉండాలి

స్వేచ్ఛాయుతంగా ప్రజలు ఓటు హక్కును వినియోగించుకునే విధంగా ఎన్నికలు నిర్వహణ

జగిత్యాల జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్



2లో...

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ఎన్నికల కమీషన్ ఉత్తర్వుల మేరకు జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన ఎస్పీ మంగళవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా యొక్క స్థితిగతులను గురించి,ఎన్నికల నిర్వహణలో తీసుకోవాల్సిన చర్యల గురించి అధికారులతో సమావేశం నిర్వహించారు.









# కలలో ఊహించని అభివృద్ధి సిరిసిల్లలో జరిగింది

మొదటి పేజి తురువాయి..



మూడు ఏళ్లు మేథోమదనం చేసి ధరణి పోర్టల్‌ను తెచ్చామని మీ భూమిపై మీకిచ్చిన అధికారం ధరణి, మీ బొటన వేలిముద్ర లేకుండా ఏమి చేయలేమన్నారు. అగ్రనేత రాహుల్ గాంధీ, పిసిసి అద్యక్షులు, సిఎల్పీ నాయకుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ధరణిని తీసి బంగాళఖాతంలో వేస్తామని అంటున్నారని తెలిపారు. ధరణిని తీసేస్తే మళ్లీ విఆర్ఓ, గిరిదవరి వ్యవస్థ వచ్చి పైరవీలు సాగుతాయని అప్రమత్తంగా ఉండలన్నారు. ధరణిపై ఆర్‌డిఓ, కలెక్టర్, చివరకు సిఎంకు కూడా దీనిపై అధికారం లేకుండా చేశామన్నారు. కేవలం రైతులకే అధికారం ఇచ్చామని బొటనవేలి ముద్ర లేకుండ మార్చే అవకాశం లేదని స్పష్టం చేశారు. సమైక్య పాలనలో మానేరు జలాశయంలో దుమ్ము లేచేదని స్వరాష్ట్రం వచ్చిన తరువాత మత్తడి దూకే పరిస్థితి వచ్చిందన్నారు. కలలో కూడ కనిపించని అభివృద్ధి సిరిసిల్లలో జరిగిందన్నారు. సిరిసిల్లలో కెటిఆర్ గెలిచిన తరువాత చేనేత కార్మికుల దశ మారిందన్నారు. సమైక్య పాలనలో ఉద్యమ సమయంలో ప్రొపెసర్ జయశంకర్, నేను సిరిసిల్ల మీదుగా హైదరాబాద్ వెళుతుండగా రాత్రి పూట గోడలపై ఆత్మహత్యలు పరిష్కారం కావు చావకండి రాతలు చూసి చలించిపోయామని కెసిఆర్ తెలిపారు. 70 ఏండ్ల స్వాతంత్ర్యంలో వాల్ రైటింగ్ చూడాల్సి వచ్చిందని బాదపడ్డామని తెలిపారు. తాను ఎంపిగా ఉన్న సమయంలో ఒకే రోజు ఏడుగురు కార్మికులు చనిపోవడం తనను తీవ్రంగా కలచివేసిందని అప్పుడు దండం పెట్టి 50 లక్షలు సమకూర్చి సచ్చిపోకండి కాపాడుకుంటామని భరోసా ఇచ్చినట్లు కెసిఆర్ వివరించారు. దీంతో కొంత ఉపశమనం వచ్చినప్పటికి కెటిఆర్ ఎమ్మెల్యేగా కావడం చేనేత మంత్రిగా ఉండడంతో ఆత్మహత్యలు చేసుకునే స్థితి నుంచి చల్లగా బతికేలా చేశారని తెలిపారు. భవిష్యత్తులో సిరిసిల్లను మరో షోలాపూర్‌గా తీర్చిదిద్దుతానని సిఎం కెసిఆర్ హమీ ఇచ్చారు. వచ్చే ఎన్నికల్లో మనమే గెలువబోతున్నామని కార్మికుల, పరిశ్రమ అవసరాలు తీర్చుతామన్నారు. చేనేత కార్మికులు బతుకాలని, మరమగ్గాలు నడువాలని బతుకమ్మ చీరల పథకం ద్వారా కోటి కుటుంబాలకు చీరలు అందిస్తే కొంత మంది దుర్మార్గులు వాటిని కూడ కాల్చివేశారని విమర్శించారు. చీరల కోసం కాదని, ఉరి పెట్టుకుని చనిపోయిన చేనేత కార్మికుల కన్నీళ్లు తుడిచే గొప్ప పథకమన్నారు. తాము ఆదారా బాదరాగా మేనిపేస్టోను తయారు చేయలేదని తెలిపారు. కళ్యాణలక్ష్మి పథకం, ఆసరా పింఛన్‌లు, రైతుబంధు పథకం దశల వారిగా పెంచుకుంటుపోతామని తెలిపారు. తెలంగాణలో 3 కోట్ల టన్నులు వడ్లు పండించి యావత్ దేశానికి అన్నం పెడుతున్నామని తెలిపారు. బెత్తెడు జాగ ప్రస్తుతం కనిపించడం లేదని బ్రహ్మాండంగా పచ్చగా కళకళాడుతుందని తెలిపారు. తెల్ల రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం అమలు చేయనున్నట్లు తెలిపారు. తొమ్మిదిన్నర సంవత్సరాలలో దేశంలోనే అన్ని రకాలుగా తెలంగాణ నెంబర్ వన్‌గా మారిందన్నారు. కాంగ్రెస్ నాయకులు అంటున్నట్లు కరంట్ మూడు గంటలు కావాల్నా...24 గంటలు కావాల్నా అని ప్రజలను ప్రశ్నించారు. చేతగాని కాంగ్రెస్ పార్టీ 60 ఏండ్లు పరిపాలించి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిందని ధ్వజమెత్తారు. ప్రదానమంత్రి మోడి రాష్ట్రంలో కూడ 24 గంటల కరెంటు లేదన్నారు. కెసిఆర్ పట్టుదలతోనే తెలంగాణ రైతాంగానికి 24 గంటల కరెంటు వచ్చిందన్నారు. పదేండ్లుగా తెలంగాణ ప్రశాంతంగా ఉందని కులాల కొట్లాట లేదని, మతాల మద్య ఘర్షణలు లేవని గంగా యమునా తెహజీబ్‌లా రాష్ట్రంలో అందరు కలిసిమెలిసి ఉన్నామన్నారు. హిందువులు, ముస్లీంల పంచాయితీలు పెట్టే దుర్మార్గులున్నారని జాగ్రత్తగా ఉండలన్నారు. కెటిఆర్ ఉండగా సిరిసిల్లకు ఎలాంటి లోటు ఉండదని కెసిఆర్ అన్నారు. మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ 9 ఏండ్ల పాలనలో ప్రతి ఎకరాకు నీరు అందించామని తెలిపారు. సిరిసిల్లను జిల్లాగా చేసి చూపించామని సిరిసిల్లలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టమన్నారు. కాళేశ్వరం ద్వారా గోదావరి జలాలు మన బీళ్లకు పారుతున్నాయని ఎండకాలంలో కూడ అప్పర్ మానేరు మత్తడి దూకుతుందన్నారు. మనది చేతల ప్రభుత్వం..చేనేతల ప్రభుత్వమన్నారు. రాష్ట్రంలోనే మొదటి కేజీ టూ పిజీ క్యాంపస్ మన గంభీరావుపేటలో ఏర్పాటు చేసుకున్నామన్నారు. సిరిసిల్లకు మెడికల్ కాలేజీ, ఇంజనీరింగ్ కాలేజీ ఇచ్చిన ఘనత కెసిఆర్‌ది అన్నారు. త్వరలో జరిగే ఎన్నికల్లో సిఎం కెసిఆర్ హ్యాట్రిక్ సిఎంగా రికార్డు సృష్టిస్తారని తెలిపారు. ఈ సభలో బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామరావు, మాజీ స్పీకర్ మదుసూదనచారి, ఎమ్మెల్సీ రమణ, టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, టెక్స్‌టైల్ కార్పోరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్, బిఆర్‌ఎస్ జిల్లా అద్యక్షుడు తోట ఆగయ్య, జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి, పట్టణ అద్యక్షుడు జిందం చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఎడుగురు వెలుమలకు టికెట్లు ఇచ్చి దొరలకు పెద్దపీట వేస్తున్న పార్టీ

- కాంగ్రెస్ పార్టీ చరిత్రలో నీచమైన పార్టీగా నిలిచిపోతుంది
- బిసిలను రాజకీయ బానిసలుగా చూస్తున్న కాంగ్రెస్
- టికెట్ల కేటాయింపులో బిసిలకు తీవ్ర అన్యాయం
- తనను రాజకీయంగా ఎదురుకోలేక కుట్రలు పన్నిన విజయ రమణా రావును ఓడించి బహుజన అభ్యర్థిని గెలిపించుకుంటాం: జడ్పిటిసి గంట రాములు
- రేవంత్ రెడ్డి తీరుపై కాంగ్రెస్‌ను వీడనున్న జడ్పిటిసి గంట రాములు



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** బిసిలను బానిసలుగా చూస్తున్న కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ప్రజలు తగిన బుద్ధి చెప్పబోతున్నారని కాంగ్రెస్ నాయకుడు, ఓదెల జడ్పిటిసి గంట రాములు ఆగ్రహం వ్యక్తం చేవారు. కాంగ్రెస్ పార్టీలో తనకు జరిగిన అవమానాలకు నిరసనగా, ఆ పార్టీతో 30 ఏళ్లుగా ఉన్న అనుబంధానికి స్వస్తి పలుకుతున్నట్లు గంట ప్రకటించారు. ఈ మేరకు మంగళవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టికెట్లు ఇస్తే గెలిచే సత్తా బిసిలలో ఉండదని పేర్కొంటూ కేవలం 12 మందికే టికెట్లు ఖరారు చేయడం సిగ్గుచేటని విమర్శించారు. ఆ సీట్లు కూడా ఎంఐఎం పార్టీ గెలిచే స్థానాలను బిసిలకు ముష్టిగా వేయడం కాంగ్రెస్ పార్టీ నైజాన్ని బహిర్గతం చేసిందని దుయ్యబట్టారు. బిసిలను రాజకీయ అవసరాల కోసం మాత్రమే వాడుకోవడం, కాంగ్రెస్ పార్టీకి అలవాటయ్యిందని ఆయన, 7గురు వెలమలకు టికెట్లు ఇచ్చి దొరలకు పెద్దపీట వేసిన నీచమైన పార్టీగా చరిత్రలో నిలిచిపోయిందని అన్నారు. కర్ణాటక ఫార్ములా అంటూ ఉపన్యాసాలతో ఊరడించిన అధిష్టానం, చేతల్లో మాత్రం శూన్య హస్తం చూపించి, ఉత్త మాటలతో బిసిలను మోసం చేసిందని ఘాటుగా వ్యాఖ్యానించారు. బిసి నాయకుడు పొన్నాల రాజీనామా చేస్తే బూతులతో రెచ్చిపోయిన రేవంత్ రెడ్డి, నాగం జనార్ధన్ రెడ్డి రాజీనామా చేస్తే మాత్రం సంది పేరుతో బుజ్జగింపులకు పాల్పడ్డాడని అన్నారు. పక్క పార్టీ నాయకులతో కరాచలనం చేస్తేనే తప్పుగా చిత్రీకరించిన రేవంత్, మరి ఆ పార్టీల నేతలను ఎందుకు పార్టీలో చేర్చుకుంటున్నాడో సమాధానం చెప్పాలని నిలదీశారు. జిల్లాలో సైతం మూడు సీట్లను బిసి యేతరులకు కేటాయించడం పట్ల గంట తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. స్థానిక కాంగ్రెస్ అభ్యర్థి విజయ రమణ రావు తీరును సైతం రాములు తూర్పారబట్టారు. అధికార పార్టీ ఎమ్మెల్యేతో లాలూచి పడి దందాలు సాగిస్తున్న సంగతిని ప్రజలు తెలుసుకున్నారని అన్నారు. గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్‌ఎస్ అభ్యర్థి భాను ప్రసాద రావుకు సహకరించి, బిఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీలు వేరు వేరు కాదని నిరూపించారని పేర్కొన్నారు. తనను రాజకీయంగా ఎదుర్కోలేక కుట్రలు పన్నిన విజయ రమణా రావును ఓడించి బిసిల శక్తిని చాటుతామని, పెద్దపల్లి బహుజన అభ్యర్థిని గెలిపించుకుంటామని స్పష్టం చేశారు. విలేకరులతో మాట్లాడుతూ జడ్పిటిసి గంట రాములు ఉద్వేఘానికి లోనయ్యారు. బిసిలను బాధ పెట్టిన పార్టీ బాగుపడదని శాపనార్థాలు పెట్టారు. ఇక అవమానాలు పడటం తనతో కాదని, కాంగ్రెస్ పార్టీని వీడుతున్నట్లు ప్రకటించారు. త్వరలో తన అనుచరులు, సీనియర్లతో సమావేశమై రాజకీయ కార్యచరణ ప్రకటిస్తానని తెలిపారు. తనతోపాటు పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు ప్రయాణిస్తారని అన్నారు.

# చారిత్రక నగరం కరీంనగరం

మొదటి పేజి తురువాయి..



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వరాష్ట్ర సాధన కోసం సింహ గర్జనతో సమరశంఖాన్ని పూరించింది ఇక్కడి నుంచే అని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కరీంనగర్ జిల్లాలో నిర్మించారని, ఎన్నింటికో వేదికగా నిలిచిన ఘనత కరీంనగర్‌ది అని, కేసీఆర్‌కు ఇష్టమైన నగరం కరీంనగర్, ఎన్నిక ఏదైనా కేసీఆర్‌కు అండగా నిలిచిన నగరం కరీంనగర్ అని, నన్ను 3 సార్లు గెలిపించిన ప్రజల రుణం తీరుకునేందుకు సీఎం కేసీఆర్ సహకారంతో కోట్లాది రూపాయలు నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. 10 సంవత్సరాల పాలనలో నగరాన్ని గొప్పగా అభివృద్ధి చేశామన్నారు. అభివృద్ధి కొనసాగాలంటే కేసీఆర్‌ను గెలిపించాలని కోరారు. కేసీఆర్ పాలనలో లా అండ్ ఆర్డర్ బేషుగ్గా ఉందన్నారు. వాంతి భద్రతుల ఉన్న చోటే అభివృద్ధి జరుగుతుందని, కేసీఆర్ చేతుల్లోనే తెలంగాణ క్షేమంగా ఉంటుందని అన్నారు. మీ ఆకాంక్ష మేరకు అభివృద్ధి చేశానని, ఇంకా చేయాల్సి ఉందని, సమస్యలు చూసి పారిపోలేదని, పోరాటం చేశానని అన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ల ఆశీర్వాదంతో 4వ సారి బరిలో దిగుతున్న నన్ను ఆశీర్వదించండని కోరారు. 10 గంటలకు ప్రజా ఆశీర్వాద సభ అని, ఈ సభలో మంత్రి కేటీఆర్ పాల్గొంటున్నారని తెలిపారు. నియోకవర్గ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. 9వ తేదీన తొలి నామినేషన్ అని, 10వ తేదీన 2వ నామినేషన్ దాఖలు చేస్తానని, బొమ్మకల్ హనుమాన్ టెంపుల్ నుండి ప్రచారం ప్రారంభిస్తానని తెలియజేశారు. 2018 ఎన్నికల్లో తనను ఓడించేందుకు కుట్రలు పన్నారని ఈటెల చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదని, ఈటెలది దుర్మార్గాపు ఆలోచన అని విస్మరించారు. కేసీఆర్ ఇచ్చిన బి ఫామ్ మాకు పవిత్ర గ్రంధంతో సమానమని అన్నారు. సీఎం కేసీఆర్ ఫోటోతో గెలిచి, ఏళ్ళ తరబడి పదవులు అనుభవించిన ఈటెల ఇప్పుడు కేసీఆర్‌పై ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. రాబోయే ఎన్నికల్లో కేసీఆర్ ఫోటో లేకుండా గెలువగలవా అని సవాల్ విసిరారు.

## శాంతి భద్రతల దృష్ట్యా ప్రజలకు పోలీసులు అందుబాటులో ఉండాలి

మొదటి పేజి తురువాయి..

అనంతరం విలేకరుల సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ సూచించిన మార్గదర్శకాల ప్రకారం జిల్లాలో స్వేచ్ఛాయుతగా ప్రజలు ఓటు హక్కును వినియోగించుకునే విధంగా ఎన్నికలు నిర్వహిస్తామని ఎస్పీ అన్నారు. జిల్లాలో మహిళా భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తామని, నేరాల నియంత్రణ కోసం కట్టుదిట్టమైన చర్యలు ఉంటాయని ఎస్పీ స్పష్టం చేశారు. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలంతా సహకరించాలని కోరారు. శాంతి భద్రతల దృష్ట్యా జిల్లా ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో వుంటానన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున సోషల్‌మీడియాలో వ్యక్తులను రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెట్టరాదని, ఎవరైనా పై చర్యలకు పాల్పడితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎన్నికలకు సంబంధించి ఎవరైనా ప్రలోభాల గురిచేసిన, భయభ్రాంతులకు గురిచేసినా జిల్లా పోలీస్‌లకు లేదా డయల్ 100కి సమాచారం అందిస్తే వాటిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం జిల్లాలోని పోలీస్ అధికారులు ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించారు.



# ప్రజాబందు రసమయి బాలకిషన్ హ్యాట్రిక్ విజయం గులాబిదే

**- రసమయి బాలకిషన్ ను అత్యదిక మెజార్టీతో గెలిపించాలి**

**- ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు,బోయినిపల్లి వినోద్‌కుమార్**

తిమ్మాపూర్,ప్రభాత వార్త:,



నాడు తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రజాగాయకుడిగా ఉద్యమానికి ఊపిరి పోసి నేడు ప్రజాగాయకుడిగా వేసే ప్రతి అడుగు నియోజక వర్గ అబివృద్ధికై వేస్తున్న మానకొండూర్ ఎమ్మెల్యే ప్రజా బందు.రసమయిబాలకిషన్ హ్యాట్రిక్ విజయం గులాబీ దే అత్యదిక మోజార్టీతో గెలిపించాలని బోయినిపల్లి వినోద్ కుమార్ అన్నారు.

మానకొండూర్ అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికల ప్రచార వ్యూహంలో భాగంగా తిమ్మాపూర్ మండలం కొత్తపల్లిలోని సాయిరాం గార్డెన్‌లో బూత్ స్థాయి బాద్యుల సమావేశంలో పాల్గోన్న ప్రణాళిక సంఘం ఉపాద్యక్షులు, బోయినిపల్లి వినోద్ కుమార్, తెలంగాణ సాంస్కృతిక సారధి చైర్మన్ మానకొండూర్ ఎమ్మెల్యే డా.రస మయి బాలకిషన్,కరీంనగర్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అద్య క్షుడు,సుడా చైర్మన్ జివి రామకృష్ణా రావు హాజరయ్యారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు,బూతు స్థాయి కమీటి మెంబర్లు నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ప్రతి ఓటర్‌ను కలుసుకొని బీఆర్ఎస్ కార్యక్రమాలను వివరించాలన్నారు.ప్రతి కార్యకర్త చిత్త శుద్దితో పని చేయాలని,కాంగ్రెస్,బీజేపి తప్పుడు ప్రచారాలను ప్రజలకు అర్ధం అయ్యేలా వివరించాలని కోరారు. గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి హామీలపై ప్రజల్లో ఎంతో నమ్మకం ఉందని కేసీఆర్ ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు అనేక పధకాలను కూడా తీసుకవచ్చిన విషయం ప్రజలకు వివరించాలని సూచించారు.అనునిత్యం ప్రజలకోసం తపించే రసమయి బాలకిషన్ గారిని అత్యదిక మెజార్టీతో గెలిపించి ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి బహుమతి ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి,వైస్ ఎంపీపీ ల్యాగల వీరారెడ్డి,ఎంపీటీసీ కవ్వంపల్లి పద్మ,నాయకులు దుంద్ర రాజయ్య,పాశం అశోక్ రెడ్డి,పొన్నం అనిల్ గౌడ్,బేతిశ్రీనివాస్‌రెడ్డి,వేల్పుల మల్లయ్య మేడి అంజయ్య,రెడ్డి తిరుపతిరెడ్డి, కాటీక వినోద తదితరులు పాల్గోన్నారు.

# తెలంగాణ సంస్కృతిని కొనసాగిద్దాం

**అమ్మవారి దయతో తెలంగాణ ఎప్పుడూ సుభిక్షంగా ఉండాలి**

**జగిత్యాలలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న కల్వకుంట్ల కవిత**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



ఎంతో ప్రత్యేక విశిష్టత కలిగిన తెలంగాణ పండుగలను సగర్వంగా చాటి చెబుదామని,మన సంస్కృతిని ఇలానే కొనసాగిద్దామని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పిలుపునిచ్చారు. తెలంగాణ పండగలు,కళలు ఎప్పటికీ వర్థిల్లుతుం డాలని అన్నారు.వందల ఏళ్ల నుంచి బతుకమ్మ పండుగతో సంస్కృతిని కాపాడుతున్న ఘనత మహిళలకు దక్కుతుందని స్పష్టం చేశారు.వందల సంవత్సరాల నుంచి బతుకమ్మ పండుగను విడవ కుండా మన సంస్కృతిని కాపాడు తున్న ఘనత ఆడబిడ్డలకు దక్కుతుందని స్పష్టం చేశారు.మరో వందేళ్ల పాటు కూడా బతుకమ్మ పండుగకు దోఖా ఉండకూడదన్న ఉద్దే శంతో తెలంగాణ ఉద్యమ సమయంలో పాఠశాలలకు వెళ్లి చిన్న పిల్లలకు బతుకమ్మ ఆవశ్యకతను చెప్పే వాళ్లమని గుర్తు చేశారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మరింత ఉత్సాహంతో ఘనంగా బతుకమ్మను నిర్వహించు కుంటున్నామని చెప్పారు. మంగళవారం రోజున జగిత్యాల పట్టణంలో జంబిగద్దె నుండి ర్యాలీగా పాత బస్టాండ్ లోని వివేకానంద స్టేడియం వరకు వైభవోపేతంగా జరిగిన బతుకమ్మ సంబరాల్లో కల్వకుంట్ల కవిత పాల్గొ న్నారు.ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ మన సంస్కృతి కచ్చితంగా ఇలాగే కొనసాగాలని ఆకాంక్షించారు.సంస్కృతి లేని సమాజం అంటే వేర్లు లేని చెట్లు వంటిదని స్పష్టం చేశారు.సంస్కృతిని మరిచిపోయే సమాజం బాగుండదు కాబట్టి పండగలను సగర్వంగా చాటి చెబుతూ ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. మొట్టమొదటిసారిగా తాను మైక్ ముందు బతుకమ్మ పాట పాడానని, యూట్యూబ్‌లో అందరూ ఆ పాట విని అభిప్రాయాలు తెలియజేయాలని కోరారు. రాబోయే తరాల్లో బతుకమ్మ పాట పదిలంగా ఉండేందుకు పిల్లలకు బతుకమ్మ పాటలు నేర్పించాలని కోరారు.సిఎం కెసిఆర్ 2014లో అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ పల్లెలన్నీ,నీళ్లతో,చెరువులతో కళకళలాడు తున్నాయని తెలిపారు.అమ్మవారి దయతోటి తెలంగాణ ఇలానే సుభిక్షంగా ఉండాలని,మంచిగా పంటలు పండాలని ఆకాంక్షించారు.బతుకమ్మ వేడుకలకు ఏర్పాట్లు చేసిన ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్,భారత జాగృతి కార్యకర్తలను కవిత అభినందించారు.ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ మాట్లాడుతూ తెలంగాణలో మహిళలకు బతుకమ్మ పెద్ద పండుగని ఎమ్మెల్సీ కవిత ప్రోత్సాహంతో మహిళలు ఈ వేడుకల్లో పెద్ద సంఖ్యలో పాల్గొని పాటలు పాడుతూ బతుకమ్మ సంబరాలు ఎంతో నిర్వహించుకుంటున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎల్.రమణ,రాష్ట్ర ఆర్థిక సంఘం మాజీ చైర్మన్ రాజేశంగౌడ్,జిల్లా గ్రంథాలయ చైర్మన్ చంద్రశేఖర్‌గౌడ్,మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్,కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు,మహిళలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్,బిజెపి పార్టీ నుండి కాంగ్రెస్‌లోకి చేరికలు

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని గొల్లపల్లి,వెనుగుమట్ల గ్రామాల నుండి పలువురు బిఆర్ఎస్ పార్టీని వీడి మం గళవారం నాడు హైదరాబాద్‌లో టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.కాంగ్రెస్‌పార్టీలో చేరిన వారిలో గొల్లపల్లి మండల వార్డు మెంబర్స్ పోరం అధ్యక్షులు బిఆర్ఎస్ సంయుక్త కార్యదర్శి గురజాల బుచ్చిరెడ్డి,బిజెపి మండల ప్రధాన కార్యదర్శి కచ్చు మల్లయ్య,పడాల సత్తన్న వెనుగుమట్ల వార్డు సభ్యులు ఎల్లాల లింగారెడ్డి,గ్రామ యూత్ కన్వీనర్ ఎల్లాల విక్రమ్‌రెడ్డి,సీనియర్ నాయకులు ఏలేటి రాంరెడ్డి చేరారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముస్కు నిశాంత్‌రెడ్డి,సర్పంచ్ రేవెళ్ల సత్యనారాయణగౌడ్,రాజేశ్వర్‌రావు,నేరెళ్ల మహేష్,వొటూరి సతీష్‌గౌడ్ తదితురులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ చొప్పదండి నియోజకవర్గ ఇంచార్జీ మేడిపల్లి సత్యం

కొడిమ్యాల,ప్రభాతవార్త :



కొడిమ్యాల మండలం చెప్యాల గ్రామానికి చెందిన వద్లకొండ శ్రీధర్(పోలీస్ కానిస్టేబుల్) తల్లి వద్లకొండ బుచ్చమ్మ శనివారం రోజున మరణించడంతో వారి కుటుంబ సభ్యులను కాంగ్రెస్‌పార్టీ చొప్పదండి నియోజకవర్గ ఇంచార్జీ మేడిపల్లి సత్యం కాంగ్రెస్‌పార్టీ నాయకులతో కలిసి పరామర్శించారు.వారి వెంట చెప్యాల మాజీ సర్పంచ్ అక్కపెల్లి రాజేశం,కాంగ్రెస్ పార్టీ నాయకులు చిర్ర ప్రవీణ్,గుజ్జుల సునీల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## నేరాలు-దారుణాలు

# అమ్మ.. నాన్నకు ఏమైంది..?

**-తండ్రి మృతితో తల్లిని అడుగుతున్న రెండేళ్ల కొడుకు**

**-మృతదేహంపై పడి లేవమని రోధించిన కొడుకు**

**-చూపరులను కంటి తడి పెట్టించిన ఘటన**

కోనరావుపేట,ప్రభాతవార్త



అమ్మ.. నాన్నకు ఏమైంది, లేవమని చెప్పి అని తల్లిని ఓ రెండేళ్ల కొడుకు అడుగుతుంటే అక్కడున్న చూపరులను కంట తడి పెట్టించింది. కోనరావుపేట మండలం వెంకట్రావుపేట గ్రామానికి చెందిన పల్లం లక్ష్మన్(35)అనే యువకుడు అనారోగ్యంతో మృతి చెందాడు. లక్ష్మన్ మండలంలో సామాజిక కార్యక్రమాలు చేస్తూ, ప్రజల మన్ననలు పొందాడు. గత కొద్ది రోజులుగా అనారోగ్యం బారిన పడి



మంచం పట్టాడు. ఖరీదైనా వైద్యం అందించినప్పటికి, ఫలితం లేకుండా పోయింది. మంగళవారం లక్ష్మన్ మృతి చెందగా, భార్య కవిత, కూతురు మహిత 5, కొడుకు విశ్వం 2 ఉన్నారు. రోజు కొడుకు విశ్వంతో అడుకునే లక్ష్మన్ లేవకపోవడం, చుట్టూ మందిని చూసి, తన తండ్రికి ఏమో అయిందనీ, తండ్రి మీద పడి లేవమని ఏడ్చుతున్న తీరును చూసిన ప్రతి ఒక్కరి మనస్సు కలిసివేసింది. అందరితో కలివిడిగా ఉండే లక్ష్మన్ ఒక్కసారిగా అనారోగ్యంతో మృతి చెందగా, అధిక సంఖ్యలో జనం తరలి వచ్చారు. కాగా తండ్రి చితికి రెండేళ్ల కొడుకు విశ్వం నిప్పు పెట్టిన తీరును చూసిన వారంతా కంటితడి పెట్టారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం అదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## ఎస్‌సి, ఎస్‌టి కేసులపై విచారణ జరిపిన ఏసిపి మహేష్

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలోని పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కొలనూర్, శానగొండ గ్రామాలలో జరిగిన సంఘటనలకు సంబంధించి నమోదైన ఎస్‌సి, ఎస్‌టి కేసులపై పెద్దపల్లి ఏసిపి మహేష్ మంగళవారం విచారణ చేపట్టారు. కొలనూర్ లో ఉపాధ్యాయురాలిని వేధించిన అలాగే శానగొండ భూవివాదంలో చోటుచేసుకున్న వివాదంపై నమోదైన ఎస్‌సి, ఎస్‌టి కేసులలో స్థానికులను అలాగే సాక్షులను అడిగి కేసుకు సంబంధించిన పూర్తి వివరాల పై విచారణ చేపట్టారు. ఏసిపి మహేష్ వెంట స్థానిక ఎస్ఐ శ్రీధర్ లు ఉన్నారు.

## తహశీల్దార్ ఎదుట 18 మంది బైండోవర్

వీణవంక, ప్రభాత వార్త:

రేపు జరుగబోయే ఎన్నికల్లో ఎన్నిక నియామవళి అనుసరించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా వీణవంక మండలంలోని 26 గ్రామాల్లో నేర చరిత్ర గల వ్యక్తులతో పాటు బెల్ట్ షాపు యజమానులను కలుపుకుని 18 మందిని మంగళవారం మండల తహశీల్దార్ తిరుమల రావు ఎదుట హాజరుపరిచినట్లు ఎస్ఐ ఆసిఫ్ విలేకరులకు తెలిపారు.

# ఘనంగా దుర్గామాతకు పూజలు

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలోని త్రిశక్తి ఆలయంలో గణేశ నవదుర్గా మండలి ఆధ్వర్యంలో శ్రీదుర్గామాత శరన్నవరాత్రోత్సవాల సందర్భంగా ఆలయంలో మహిళలకే సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షుడు కటుకం గణేష్ మాట్లాడుతూ ఈ నెల 19న బోనాలు, 20న సరస్వతీపూజ, అక్షరాభ్యాసం, 22న దుర్గాష్టమి వేడుకలు చేపడుతున్నామని, ఈ వేడుకలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరనారు. అలాగే స్థానిక కళాశాల మైదానం సమీపంలో శ్రీదుర్గామాత దేవాలయంలో శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా ఆలయంలో అభిషేకం, ఛండీహవనం చేపట్టారు. ఈ హవనంలో అరుగుల నరేష్ -లావణ్య, జుంబర్తి రమేష్ - వర్ష, గుడ్ల శ్రీనివాస్-సునీత, నడిమట్ల రాందాస్ -నర్మద దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నవదుర్గా మండలి గౌరవాధ్యక్షుడు కట్ట నారాయణ, ఉపాధ్యక్షులు తాటిపాముల రమేష్, గజ్జల శంకర్, పోతని రాజేశం, అడువాల ప్రభాకర్, కస్తూరి రాజేశ్వర్, చింతకృష్ణస్వామి, అర్చకులు



వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సులో ప్రయాణించండి.. బహుమతి పొందండి

కోరుట్ల, ప్రభాతవార్త



ఆర్టీసీ రోజురోజుకు ఆదాయాన్ని పెంచుకునే రీతిలో ప్రచారం చేపడుతూ ప్రయాణీకులను ఆకట్టుకునేందుకు వినూత్న పథకాలను ప్రవేశపె డుతూ ముందుకు దూసుపోతుం దని కోరుట డిపో మేనేజర్ విజయ మాధురి అన్నారు. టీఎస్ ఆర్టీసీ మహిళలకు రాఖీ పౌర్ణమి పండుగ సందర్భంగా బహుమతులను అందజేయగా, బతుకమ్మ, దసరా పండుగలకు కూడా అమలు చేయాలని ఆర్టీసీ సమాయత్తమైంది. దీనిలో భాగంగా ఆర్టీసీ ఈ నెల 18 నుండి 30వ తేది వరకు ఆర్టీసీ బస్సులో ప్రయాణించే మహిళలకు, పురుషులకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని రీజియన్లలో కలిసి 110మందికి రూ. 11లక్షల నగదు బహుమతిని అందజేయనున్నట్లు ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ప్రకటించారన్నారు. రీజియన్‌లోని మహిళలు 5గురు, పురుషులు 5గురు చొప్పున రూ. 9వేల 9వందల నగదు బహుమతి అందజేస్తామని, ప్రయాణీకులు బస్టాండ్‌లో గల లక్కీడ్రా బాక్స్‌లో పేరు, సెల్ నెంబర్ టికెట్ వెనుకాల వ్రాసి బాక్స్‌లో వేయాలని సూచించారు. దసరా పండుగ అనంతరం ఇట్టి లక్కీ డ్రాలను తీసి ఎంపీ సజ్జనార్ చేతుల మీదుగా అందజేయబడుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రయాణీకులంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## నర్మాల గ్రామంలో యుపీఎస్సీ అధికారుల అధ్యాయనం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండలం నర్మాల గ్రామంలో మంగళవారం యుపీఎస్సీ అధికారుల గ్రామంలో పర్యటించారు. వివిధ రాష్ట్రాలకు చెందిన జటిన్‌కుమార్ యాదవ్, టెంపమే మండల్, అంబుజ్ తోమర్, జై ప్రకాష్ కుమావత్, రాహుల్‌లు గ్రామంలో పర్యటించి గ్రామంలోని పరిస్థితులపై అధ్యయనం చేశారు. గ్రామంలోని పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి గ్రామాభివృద్ధి, గ్రామంలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నాల్గు రోజుల పాటు అధికారులు గ్రామంలో పర్యటించి గ్రామంలోని వివిధ పరిస్థితులపై అధ్యయనం చేయనున్నట్లు ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు. వారి వెంట గ్రామ సర్పంచ్ ఎడబోయిన రాజు, రేషన్ డీలర్ పురం రాజేశ్వర్‌రావులతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## దుర్గామాతను దర్శించుకున్న కాంగ్రెస్ నాయకులు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



శరనవరాత్రి ఉత్సవాలలో భాగంగా గంభీరావుపేట మండల కేంద్రంలోని దుర్గామాతను సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కెకె మహేందర్‌రెడ్డి మంగళవారం అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు దోమ్మాట నర్సయ్య, కొమిరిశెట్టి తిరుపతి, కల్లూరి బాపురెడ్డిలతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## బీజేపీ, కాంగ్రెస్‌ల నుండి బీఆర్ఎస్‌లో చేరిక

కథలాపూర్, ప్రభాతవార్త



మండలంలోని దుంపేట్ గ్రామ సర్పంచ్ అంబటి లతపురుషోత్తం, బీజేపీ నాయకులు అంబటి జలేందర్‌లు, మండలంలోని సిరికొండ గ్రామానికి చెందిన వైద్యుడు ప్రభురాజ్ కిశోర్ కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీలో వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు ఆధ్వర్యంలో మంగళవారం వేర్వేరుగా చేరారు. వారికి మంత్రి కేటీఆర్, మార్క్‌ఫెడ్ మాజీ చైర్మెన్ లోక బాపురెడ్డిలు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నాగం భూమయ్య, మండలాధ్యక్షుడు గడీల గంగాప్రసాద్, నాయకులు ఎండి.రఫీ, వేణుగోపాల్, భూపెల్లి రాకేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## గడగడపకు కాంగ్రెస్ పార్టీ

పెగడపల్లి - ప్రభాతవార్త :



మండలంలోని నామాపూర్ గ్రామంలో మంగళవారం మండల కాంగ్రెస్ నాయకులు మండల అధ్యక్షులు బుర్ర రాములుగౌడ్ అధ్వర్యంలో గడగడపకు కాంగ్రెస్ పార్టీ ఆరు పథకాలను వివరిస్తూ కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర రాములు గౌడ్, మండల ఉపాధ్యక్షులు సంది మల్లారెడ్డి, తడగొండ రాజు, నాయకులు ఓరుగల శ్రీనివాస్, చాట్ల భాస్కర్, పటేల్ సత్యనారయణ రెడ్డి, ఆకుల విష్ణు, పురుషోత్తం, అనీల్, ప్రవీణ్‌కుమార్, కడారి తిరుపతి, మద్దెల సుధీర్, సుంకరి రవి, శ్రీరాం అంజయ్య, మాదారపు శ్రీధర్ రావు తదితరులు ఉన్నారు.

# కోరుట్ల వార్త



## గజ, ఆంజనేయ వాహనాలపై శ్రీవారు

కోరుట్ల, ప్రభాతవార్త



దసరా శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా మంగళవారం పట్టణంలోని శ్రీవేంకటేశ్వ రాలయంలో స్వామి వారు గజ వాహనంపై, స్థానిక అష్టలక్ష్మి ఆలయంలో స్వామి వారు ఆంజనేయ స్వామి వాహనాలపై ఊరేగారు. స్వామి వారు రథయాత్రకు పెద్ద సంఖ్యలో మహిళ భక్తులు పుర వీధుల గుండా మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ అర్చకులు బీర్నంది నరసింహాచారి, ఈఓ విక్రమ్, జూనియర్ అసిస్టెంట్ నర్సయ్య, ఆలయ నిర్వాహకులు ఎలిశెట్టి భూమారెడ్డి, అంజయ్యగౌడ్, గంగాధర్, వెంకటేశ్వర్‌రావు, మహేష్, వెంకట్రాములు, సురేష్, చిలుక గంగాధర్, రమేష్, కిరణ్, సతీష్, భూమయ్య, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## ఇన్‌స్పైర్ అవార్డుకు ఎంపికైన పీఆర్భీయం కళాశాల విద్యార్థినీ ఎంపిక

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పీఆర్భీయం కళాశాలకు చెందిన ఎంపీసీ విభాగంలో 985మార్కులు సాధించి ఎక్కల్‌దేవి కీర్తన రాష్ట్ర స్థాయిలో 4వ స్థానంలో నిలిచింది. కాగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసిన ఇన్‌స్పైర్ అవార్డు, స్కాలర్‌షిప్‌కు కీర్తన ఎంపికైనట్లు కళాశాల కరస్పాండెంట్ పోతని ప్రవీణ్‌కుమార్ తెలిపారు. ఈ అవార్డుకు ఎంపికైన విద్యార్థులకు ఏటా రూ. 80వేల చొప్పున ప్రతి సంవత్సరం 5సంవత్సరాల పాటూ చెల్లిస్తారన్నారు. వీటితో పాటూ 22మంది పీఆర్భీయం కళాశాల విద్యార్థులు నేషనల్ మెరిట్ స్కాలర్‌షిప్‌లకు ఎంపికైనట్లు వివరించారు.

## సిఈఐఆర్ ద్వారా పోయిన మొబైల్ ఫోన్ల అందజేత

**- జిల్లా ఎస్పీ ప్రవీణ్ కుమార్**

నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :



మొబైల్ ఫోన్ పోయిందా వెంటనే సీఈఐఆర్ పోర్టల్ ఫిర్యాదు చేయాలని లేదా దగ్గరలోని పోలీస్‌స్టేషన్‌ని సంప్రదించాలని జిల్లా ఎస్పీ సి.హెచ్. ప్రవీణ్ కుమార్ తెలిపారు. మంగళవారం రోజు స్థానిక ఎస్పీ క్యాంపు కార్యాల యంలో వివిధ పోలీస్‌స్టేషన్లలో మొబైల్‌ఫోన్స్ పోగొట్టుకున్న బాధితులకు మొబైల్‌ఫోన్స్ కనిపెట్టి తిరగి జిల్లా ఎస్పీ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. జిల్లాలో సీఈఐఆర్ వెబ్‌సైట్ ద్వారా గుర్తించి స్వాధీనంచేసుకున్న 248 సెల్‌పోన్లను వాటి యజమానులకు అందజేయడం జరిగిందని తెలిపారు. మొబైల్‌ఫోన్ జాగ్రత్తగా ఉంచుకోవాలని, నేరస్తులు దొంగలించబడిన మొబైల్‌ఫోన్లను దుర్వినియోగం చేసే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐటికోర్ ఎస్ఐ రవికుమార్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్,బిజెపిపార్టీల నుండి బిఆర్ఎస్‌లోకి భారీ చేరికలు

**కండువా కప్పి ఆహ్వానించిన మంత్రి కొప్పుల ఈశ్వర్**

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రాఘవపట్నం, గంగాదేవిపల్లి గ్రామంలోని కాంగ్రెస్,బిజెపి పార్టీల నాయకులు మంత్రి కొప్పుల ఈశ్వర్ సమక్షంలో భారీగా చేరికలు జరిగాయి.ఈ చేరికలో బిజెపైయం మండల ప్రధాన కార్యదర్శి కాసాని గంగాధర్,మాజీ ఎంపిటిసి బుర్ర రాజేందర్,ఈదుల సాగర్,చిట్యాల గంగాధర్,బిజెపి బూత్ కమిటీ అధ్యక్షులు బోయపోతు రాజు,అంకం రాందాస్,సీనియర్ నాయకులు బుర్ర నరేష్,సింగదాసరి నాగరాజ్ 200 మంది యువకులు,మహిళలు చేరారు.ఈ సందర్భంగా మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీలోకి వట్టిగానే చేరడానికి వచ్చారా లేక ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై వచ్చారా అని కాంగ్రెస్,బిజెపి పార్టీలను సూటిగా ప్రశ్నించారు. 40 ఏండ్లలో కాంగ్రెస్‌కు అభివృద్ధి చేయడం చేత కాలేదని ఎద్దేవా చేశారు.రాబోవు 5 సంవత్సరాల్లో బంగారు తెలంగాణను తయారు చేసుకోవడంలో ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. అనంతరం యువకులకు, నాయకులకు, మహిళలకు,వివిధ పార్టీల నాయకులు కండువా కప్పి ఆహ్వానించారు.కాసాని గంగాధర్ మాట్లాడుతూ చేరికకు కృషి చేసిన ప్యాక్స్ డైరెక్టర్ కొలగాని జలేందర్,ఎంపిటిసి మధుకర్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాంగం శంకరయ్య,గ్రామశాఖ అధ్యక్షులు బుర్ర తిరుపతిగౌడ్,బిఆర్ఎస్ పార్టీ మండల కో ఆర్డినేటర్ బోయపోతు గంగాధర్, మండల బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజల్లో ఉండేవారిని ఆదరించండి

కొడిమ్యాల,ప్రభాతవార్త :



పెత్తందారులను,దోపిడి దారులకు ఓటు వెయ్యవద్దని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ మేడిపల్లి సత్యం అన్నారు.మంగళవారం కొడిమ్యాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన గడగగడపకు కాంగ్రెస్ కార్యక్ర మంలో పాల్గొన్న మేడిపల్లి సత్యం మాట్లాడుతూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిని ఎన్నుకోండని విజ్ఞప్తి చేశారు.అవినీతి కుపం లో కూరుకుపోయినా కుటుంబ పాలనకి రాబోవు ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెల్లిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు గోగూరి మహిపాల్‌రెడ్డి,బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి కాడారి మల్లేషం, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ చిర్ర ప్రవీణ్, ఎంపిటిసి సభ్యురాలు జామ ల్యూరి రాజేశ్వరి రాజేందర్,వర్కింగ్ ప్రెసి డెంట్ గడ్డం జీవన్‌రెడ్డి,మాజీ సర్పంచ్లు పిడుగు ప్రభాకర్‌రెడ్డి,అక్కపెల్లి రాజేశం, రాజమల్లు, లక్ష్మారెడ్డి,ప్యాక్స్ డైరెక్టర్ నాగభూషణ్‌రెడ్డి,మహిళ కాంగ్రెస్ నాయకులు ఏదుమల సుప్రియ,గడ్డం సునీత,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సింగిరెడ్డి వినోద్‌రెడ్డి,కిసాన్ సెల్ మండల అధ్యక్షులు రాఘవరెడ్డి,కిసాన్ సెల్ నాయకులు పాశవు కిషన్‌రెడ్డి,పట్టణ అధ్యక్షులు సింగిరెడ్డి సురేం ధర్‌రెడ్డి,నాయకులు జితేంధర్‌రెడ్డి,సునీల్ రెడ్డి, మాజీ ఎంపిటిసి చంద్రమోహన్‌రెడ్డి,చిలువేరి ప్రసాద్,కొత్తూరి మహేష్,కంచర్ల రవి,దోమకొండ నర్సయ్య,రమణరెడ్డి,ముమ్మాడి స్వామి,జంగ మల్లేషం,మహాంకాళి స్వామి,సురుగు శంకర్,చిర్ర ప్రసాద్,యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్య క్షులు ముత్యం శంకర్,మండల అధ్యక్షులు అజయ్‌గౌడ్,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం తథ్యం

**- ఏఐసిసి సెక్రటరీ క్రిస్టోఫర్ తిలక్, ఎమ్మెల్యే అభ్యర్థి ఆది శ్రీనివాస్**

రుద్రంగి, ప్రభాత వార్త:

తెలంగాణలో ప్రజలు మార్పు కోరుకుం టున్నారని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం తథ్యం అని ఏఐసిసి సెక్రటరీ క్రిస్టోఫర్ తిలక్, ఎమ్మెల్యే అభ్యర్థి ఆది శ్రీనివాస్ లు పేర్కొన్నారు. రుద్రంగి మండల కేంద్రంలో రెడ్డిస్ ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ బూత్ కమిటీ, కార్యకర్తల సమావేశం జరిగింది. దీనికి ముఖ్య అతిధిగా ఏఐసిసి సెక్రటరీ క్రిస్టోఫర్ తిలక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... తెలంగాణలో ఇటీవల నిర్వహించిన ఒక సర్వే ప్రకారం రాష్ట్రంలో 65 నుండి 70 సీట్లలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని వెల్లడించారు. ఒక స్పష్టమైన మెజార్టీతో డిసెంబర్ లో అధికారం చేపడుతున్నామని పేర్కొన్నారు. సిఎం కేసీఆర్ తెలంగాణను పూర్తి అప్పుల పాలు చేశాడని, కుటుంబ పాలనలో తెలంగాణ నడుస్తుందని, ఎమ్మెల్యేలు కమీషన్ల కోసం పనిచేస్తున్నారని, నిరుద్యోగులు ఉద్యోగాలు లేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, కేసీఆర్ ప్రతి ఏటా 2 లక్షల ఉద్యోగాలు ఇస్తా అని హామీ ఇప్పటికి నెరవేరలేదని తెలిపారు. ప్రధాని మోదీ 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తానని ఇవ్వలేదని, రెండు పార్టీలు కలిసి ఎన్నికలలోకి వచ్చాయని తెలిపారు. కొనరావు పేట కు ఇప్పటి వరకు సాగు నీరు అందలేదని, తెలంగాణలో అభివృద్ధి ఎక్కడ జరగలేదని, వేరే రాష్ట్రాల్లో పరిశ్రమలు వృద్ధి చెందాయని, కానీ హైదరాబాద్‌లో ఎలాంటి పరిశ్రమలు నెలకొల్పలేదని అన్నారు. నీళ్లు, నియామకాల తెలంగాణలో మద్యం ఏరులై పారుతుందని ఎద్దేవా చేశారు. మద్యం సేవించడంలో తెలంగాణ టాప్ లో ఉంచిన ఘనత కేసీఆర్ దే అని అన్నారు. కావున ప్రజలందరూ గమనించి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి సోనియా గాంధీ ఇచ్చిన హామీలను ముందుకు యువత తీసుకెళ్ళాలని తెలిపారు. మోదీ, కేసీఆర్ ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. అదే విధంగా వైయస్ఆర్ హయంలోనే ప్రాజెక్టులన్ని ప్రారంభ మయ్యాయని, అందులో భాగంగానే నిర్మించిన కథలాపూర్, కలికోట, సూరమ్మ చెరువు ఇప్పటికి పూర్తి



కాలేదని, సామాన్య ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ లు లేవు కాని, ఎమ్మెల్యేలకు ఫామ్ హౌస్ లు, ఒక్కో చోట నాలుగు, ఐదు ఉన్నాయని అన్నారు. కావున రానున్న ఎన్నికల్లో కేసీఆర్ ను గద్దె దించాలని, రుద్రంగి బిడ్డగా మీ సంపూర్ణ మద్దతు అది శ్రీనివాస్ కు ఉండాలని, భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ బహిరంగ సభను విజయవంతం చేయాలి

ఓదెల, ప్రభాత వార్త:

రాహుల్ గాంధీ బహిరంగ సభను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ఉపాధ్యక్షులు చింతకుంట విజయ రమణ రావు పేర్కొన్నారు. మంగళవారం ఓదెల మండల కేంద్రంలో లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ఉపాధ్యక్షులు చింతకుంట విజయ రమణ రావు పాల్గొని కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ పార్టీ నాయకులకు కండువా కప్పి కాంగ్రెస్ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా విజయ రమణ రావు మాట్లాడుతూ.... అక్టోబర్ 19న పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జరగబోయే కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ బహిరంగ సభను అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, అంబాల కొమురయ్య,



చీకట్ల మొండయ్య, అంకం రమేష్, రాగిడి రవీందర్ రెడ్డి, పడాల రాజు, బోడకుంటి శంకర్, చింతం కుమారస్వామి, ఆళ్ళ సుమన్ రెడ్డి, బొంగోని శ్రీనివాస్ గౌడ్, పుప్పాల శంకర్, గోపతి సదానందం, గడిగొప్పుల సంతోష్, తీర్తాల వీరయ్య, నాగపురి రవి, మినుగు సంతోష్, క్యాతం వెంకన్న, గొర్ల శ్రీనివాస్, రాచర్ల రమేష్, రాకేష్, మహేందర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త



## పంచముఖాలతో గాయత్రిదేవిగా దర్శనం

**వైభవంగా సామూహిక కమలార్చన**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణంలోని శ్రీ భక్త మార్కాండేయ దేవాలయ ఆవరణలో శ్రీ గాయత్రి దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు 3వ రోజు వైభవంగా కొనసాగుతు న్నాయి.మంగళవారం హరిద్రా గణపతి పూజ,నిత్య పూజ, మంగళహారతి,మంత్ర పుష్పం, సాయంత్రం సామూహిక కమ లార్చన వేద బ్రాహ్మణుల మంత్రో చ్ఛరణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అలాగే భక్తులు అమ్మవారికి ఒడిబియ్యం సమ ర్పించి మొక్కులు చెల్లించు కున్నారు.ఈ కార్యక్రమంలో పద్మశాలిసేవా సంఘం కార్యనిర్వాహక సభ్యులు,ఉత్సవ కమిటీ సభ్యులు, మహిళలు,భక్తులు,కార్యనిర్వాహక సభ్యులు పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లా ట్రైబల్ డిక్లరేషన్ సభ విజయవంతం

**గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షులు శరత్ నాయక్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



గిరిజన శక్తి జగిత్యాల జిల్లా అధ్యక్షులు భూక్యా సంతోష్ నాయక్ సభ అధ్యక్షతన మంగళవారం జగిత్యాల టౌన్ దేవిశ్రీ గార్డెన్‌లో ట్రైబల్ డిక్లరేషన్ సభను నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు శరత్‌నాయక్,వర్కింగ్ ప్రెసిడెంట్ సుబ్బు నాయక్,ప్రధాన కార్యదర్శులు విజయనాయక్,సిద్ధార్ధ్ నాయక్ పాల్గొని మాట్లాడడం జరిగింది.వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో గిరిజనుల 34 డిమాండ్స్ పైన ప్రతి పార్టీ మేనిఫెస్టో పెట్టాలని రాష్ట్రంలో ఉన్న రాజకీయ పార్టీలకు డిమాండ్ చేయడం జరిగింది.అందులో ముఖ్యంగా జనరల్ స్థానాల్లో 10 ఎమ్మెల్యే సీట్లను కేటాయించాలని,మైదాన ప్రాంత ఐటిడిఏ,పోడు భూముల శాశ్వత పరిష్కారం,రెవెన్యూ గ్రామపంచాయతీలో గోర్ బోలి భాషను ఎనిమిదో షెడ్యూల్‌లో చేర్చాలని సేవాలాల్ మహారాజ్ జయంతిని జాతీయ సెలవు దినంగా ప్రకటించాలని,జీవో నెంబర్ 3 పునరుద్ధరించాలని,ఎస్సీ,ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులను భర్తీ చేయాలని,ఇలా 34 అంశాలను ట్రైబల్ డిక్లరేషన్‌లో చేర్చడం జరిగిందని వక్తలు డిమాండ్ చేశారు.

## వివిధ కారణాలతో ఇద్దరు మృతి

పెగడపల్లి - ప్రభాతవార్త :

మండలంలోని ఏదుమోటలపల్లి, నంచర్ల గ్రామానికి చెందిన ఇద్దరు వివిధ కారణాలతో ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ సతీష్ తెలిపారు. ఏదుమోటలపల్లి గ్రామానికి చెందిన కౌటం కమల (45) అనే వివాహిత మానసిక స్థితి సరిగా లేక వ్యవసాయ బావితో పడి మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. నంచర్ల గ్రామానికి చెందిన కుంటాల గంగవ్వ (88) అనే వృద్ధురాలు వృద్దాప్యం వలన వచ్చే అనారోగ్య కారణాలతో జీవితంపై విరక్తి చెంది ఇంటి ఆవరణలో ఉన్న సేద బావిలో పడి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# బిఆర్ఎస్ పార్టీలో కొనసాగుతున్న చేరికలు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



పట్టణంలోని 12వ వార్డు దీనదయాళ్ నగర్‌కు చెందిన యువకులు స్థానిక బిఆర్ఎస్ కార్యాలయంలో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యా సాగర్‌రావు సమక్షంలో మంగళవారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ సిఎం కెసిఆర్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారాని ప్రజా సంక్షేమం కోసం సిఎం కెసిఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారాని తెలిపారు. గత ప్రభుత్వాల పాలనలో జరగని అభివృద్ధి బిఆర్ఎస్ పాలనలో జరిగిందని రాబోయే ఎన్నికల్లో కూడా అధికారంలోకి వచ్చేది ఖచ్చితంగా బిఆర్ఎస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. సిఎం కెసిఆర్ చేసిన అభివృద్ధి పనులకు ఆకర్షితులై పలువురు అధిక సంఖ్యలో బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారాని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జ్ఞానోదయ డిగ్రీ కళాశాలలో ప్రెషర్స్‌డే వేడుకలు

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త : పట్టణంలోని మనోహర్ గార్డెన్స్‌లో జ్ఞానోదయ డిగ్రీ హ్యాండ్ పిజి కళాశాల ఆధ్వర్యంలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థుల ప్రెషర్స్‌డే వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా హెప్సిబా పాల్గొని కళాశాల టాపర్‌గా నిలిచిన నలుగురు విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ ను బహుకరించారు. అలాగే కానిస్టేబుల్ నావిక దళం పోస్టల్ డిపార్ట్‌మెంట్‌లో ప్రభుత్వ ఉద్యోగం సాధించిన నలుగురు విద్యార్థులకు సన్మానం చేశారు. అలాగే ప్రతిభ కనబరిచిన పలువురు విద్యార్థులకు మెమొంటోలు, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు ఆటపాటలతో వీక్షకులను అలరించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ చెర్లపల్లి రాజేశ్వర్‌గౌడ్, డైరెక్టర్ బండారి కమలాకర్, వేణుగోపాల్, ప్రిన్సిపాల్ సంతోష్,



వైస్ ప్రిన్సిపాల్ రాజు, అధ్యాపక బృందం, తదితరులు పాల్గొన్నారు.

# చిట్టాపూర్‌లో గడప గడపకు బిజెపి

మల్లాపూర్ - ప్రభాతవార్త : మల్లాపూర్ మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో పల్లె పల్లెకు బిజెపి గడప గడపకు బిజెపి రా ష్ట్ర నాయకుడు సురభి నవీన్ కుమార్ ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మార్కండేయ



స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి అనంతరం ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇంటింటికి తిరుగుతూ బిజెపికి ఓటు వేయాలని ఓటర్లను కోరి ప్రధాని మోదీ ప్రవేశపెట్టిన పథకాలను సురభి నవీన్ ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు ముద్దం సత్యనారాయణగౌడ్, ఉపసర్పంచ్ నవీన్‌గౌడ్, బిజెపి నాయకులు కుంట జీవన్‌రెడ్డి, బుజ్జిగౌడ్, గుజ్జెరి విజయ్, భూమేశ్వర్, సీమల ప్రశాంత్, ప్రవీన్, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 21న జరగబోయే బిఎస్పి బహిరంగ సభను విజయవంతం చేయాలి

మల్లాపూర్ - ప్రభాతవార్త :



ఈనెల 21న జరగబోయే బహుజన రాజ్యాధికార గర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలని బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి పూదరి నిశాంత్ కార్తీకేయ పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలోని భరతమాత విగ్రహం వద్ద ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 21న సాయంత్రం మెట్‌పల్లిలో జరగబోయే బిఎస్పి బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా బిఎస్పి రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ హాజరవుతున్నారాని ఇట్టి సభకు నియోజకవర్గ ప్రజలు, బహుజనవాదులు, మానవతావాదులు, ఎస్సి, ఎస్టి, బిసి మైనార్టీ ఆగ్రవర్ణాల్లోని పేదలు ప్రతి ఒక్కరు హాజరై విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్రంలోని బిసిలకు 70సీట్లు ఇస్తున్న ఏకైక పార్టీ బిఎస్పి పార్టీ అని గుర్తు చేస్తూ బహుజనలందరూ ఏకమై ప్రతి చోట బిఎస్పి అభ్యర్థులను గెలిపించి బహుజన రాజ్యం వైపు అడుగులు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి నాయకులు బోద ప్రశాంత్, మోతె రమేష్, నల్ల నాగేశ్, కోరుట్ల నరేష్, స్వేరో బోద ఆకాష్, ఆర్మూర్ ప్రహ్లాద్, సాయి, లక్ష్మిరాజం, నివేద్, సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్‌ను సన్మానించిన త్రిశక్తి ఆలయ కమిటి సభ్యులు

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త : పట్టణంలోని త్రిశక్తి దేవాలయాన్ని మెట్‌పల్లి తహసీల్దార్ ఆకుల శేఖర్ మంగళవారం దర్శించుకుని పురోహితులు విధుమౌళి సమక్షంలో మంగళవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పురోహితులు విధుమౌళి తహసీల్దార్‌కు ఆశీర్వచనాలు అందించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయ కమిటి సభ్యులు తహసీల్దార్‌ను శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి అధ్యక్షుడు ద్యావనపల్లి రాజారాం, సభ్యులు గుంటుక శ్యామ్, అన్నం నాగరాజు, సాంబారి శ్రీనివాస్, ద్యావనపల్లి గణేష్‌పాల్గొన్నారు.



## మెట్‌పల్లి వార్త



# రాంపూర్ పంప్ హౌస్ ప్రయోజనాలపై ప్రజాభిప్రాయ సేకరణ

మల్యాల, ప్రభాత వార్త:




మల్యాల మండలం రాంపూర్ లో ఎస్ఆర్ఎస్పి రివర్స్ పంప్ హౌస్ వద్ద మంగళవారం వరద కాలువ ప్రాంత అభిప్రాయ సేకరణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగిత్యాల అడిషనల్ కలెక్టర్ బిఎస్ లతాతో పాటు ఆర్‌డివో పర్యావరణ పరిరక్షణ శిక్షణ పరిశోధన సంస్థ ఇంజనీర్ బిక్షపతి తో పాటు ఎస్ఆర్ఎస్పి ఇరిగేషన్ శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాంపూర్ వద్ద ఏర్పాటు చేసిన రివర్స్ పంప్ హౌస్ వల్ల తమకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని నీటి సాగుతో పాటు ఈ ప్రాంతంలో భూగర్భ జలాలు అభివృద్ధిలోకి వచ్చి తమ బాధలు తీరాయని పలువురు రైతులు పేర్కొన్నారు. అంతేకాకుండా భూగర్భ జలాల పెంపుతో పాటు పంటల సాగుకు నీటి వనరుల సౌలభ్యం వల్ల తమ బాధలు తొలగిపోయి ఈ ప్రాంతం ఆహ్లాదకరంగా మారిందని అన్నారు. అంతేకాకుండా వరద కాలువ జీవనదిగా మారడంతో పాటు జలకల సంతరించి చెట్టు చేమ పక్షులు పర్యావరణం కూడా ఆహ్లాదకరంగా మారిందని, కాకపోతే భారీ వర్షాల వల్ల కోతలు పడడం వల్ల కాస్త ఇబ్బందిగా మారిందని, దీన్ని పై అధికారులు సత్వర చర్యలు గైకొనాలని రైతులు కోరారు. అయితే వర్షాల మూలంగా ఏర్పడే పూడికను నివారించేందుకు ఉపాధి హామీ కూలీలతో అంధకాలను తవ్వించే అవకాశం పై ఆలోచిస్తామని అడిషనల్ కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి రామ్ మోహన్ రావు, మండల మాజీ వైస్ ప్రెసిడెంట్ మల్లారెడ్డి, ఇరిగేషన్ డిఈ తిరుపతి, ఈపిటిఆర్ఐ ఎక్స్‌పర్ట్ వెంకటేశం, ఇరిగేషన్ ఇంజనీర్లు వెంకటేశం, అరుణ్ కుమార్, మల్యాల రెవెన్యూ ఇన్స్పెక్టర్ తిరుపతి, వర్క్ ఇన్స్పెక్టర్ దాది మహేష్ పాల్గొన్నారు.

# ఎస్సై అన్వేష్‌యాదవ్‌ను సన్మానించిన బీఎస్పీ నేతలు

మానకొండూర్, ప్రభాతవార్త :



మండలంలోని పచ్చునూర్ గ్రామానికి చెందిన మొగిలి అన్వేష్‌యాదవ్ ఇటీవల ఎస్సై ఉద్యోగానికి ఎంపికయ్యారు. మంగళవారం ఎస్సై ఉద్యోగానికి ఎంపికైన అన్వేష్‌యాదవ్‌ను మానకొండూర్ బీఎస్పీ అభ్యర్థి నిషాని రామచంద్రం, రాష్ట్ర కమిటీ సభ్యుడు రంగు సంపత్‌గౌడ్ ఘనంగా సన్మానం చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కడుపేదరికంలో పుట్టి గొర్లు కాసుకుంటూ పట్టుదలతో చదివి ఎలాంటి శిక్షణ లేకుండా అన్వేష్ ఎస్సై గా ఎంపిక కావడం గొప్పవిషయమన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో మానకొండూర్ మండల సెక్రటరీ గన్నారం రమేష్, తిమ్మాపూర్ మండల ప్రధాన కార్యదర్శి అంబాల సతీష్, కరీంనగర్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సిరిసిల్ల అంజయ్య, ఎస్‌డిసి కన్వీనర్ సాయి, కృష్ణగౌతమ్ పాల్గొన్నారు.

# తెలంగాణ రైతులు,ప్రజలను మోసం చేసిన కేసీఆర్

**-ఈ ఎన్నికల్లో ఓటు ద్వారా తరిమి కొట్టాలి**
**-హామీలు ఇచ్చి, గద్దెనెక్కినంకా మరిచిపోవడం**
**-దళిత బంధు,బీసీ బందు ఎన్నికల పథకాలే**
**-కాంగ్రెస్ ఏఐసీసీ కార్యదర్శి క్రిస్టోఫర్ తిలక్**

కోనరావుపేట,ప్రభాతవార్త

తెలంగాణ రైతులను,ప్రజానీకాన్ని సీఎం కేసీఆర్ మోసం చేశారని కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ కార్యదర్శి క్రిస్టోఫర్ తిలక్ అన్నారు. మంగళవారం కోనరావుపేట మండలంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి క్రిస్టోఫర్ ముఖ్యఅథితిగా విచ్చేసి మాట్లాడారు. తెలంగాణ మనోభావాలను గౌరవించిన కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ ప్రత్యేక తెలంగాణను ఇచ్చిందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీకి నష్టం వాటిల్లుతుందనీ తెలిసిన, యువత బంగారు భవిష్యత్తు కోసం ప్రత్యేక తెలంగాణ ఇవ్వడం జరిగిందన్నారు. కానీ బంగారు తెలంగాణ కేవలం కల్వకుంట్ల కుటుంబానికి మాత్రమే దక్కిందన్నారు. ఎన్నికలు సమీపస్తుండడంతో ఉచిత హామీలన్ని కేసీఆర్ ఇచ్చి, గద్దెనెక్కినంకా వాటిని తుంగలో తొక్కడం పారిపాటిగా మారిందన్నారు. తెలంగాణలో అభివృద్ధి మాట పక్కన పెడితే, భారతదేశంలో పురుషులు మద్యం సేవించడంలో మాత్రం మొదటి స్థానంలో ఉంచాడని ఎద్దేవా చేశారు.కమీషన్‌ల కోసం డ్యాంలు, ప్రాజెక్టులు,రోడ్లు నిర్మాణం చేపట్టారని అన్నారు. కేంద్రంలో ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ దేశంలో 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తానని అనడం, తెలంగాణలో 2 లక్షల ఉద్యోగాలను కేసీఆర్ ఇస్తానని చెప్పి, ఇప్పటి వరకు ఆఊసే లేదన్నారు. హుజురాబాద్ ఎన్నికల సమ యంలోనే దళిత బందు తీసుకవచ్చి, ఎన్నికలు అయిన తర్వాత దాని దళితులకు దూరంగా ఉంచాడని అన్నారు. పింఛన్‌లను పెంచడం, తెలంగాణ నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ మాత్రం ప్రకటించలేదన్నారు. ఇప్పటికైనా తెలంగాణ యువకులు,నిరుద్యోగులు, మేధావులు మేల్కొని వచ్చే ఎన్నికల్లో కేసీఆర్‌ను తరిమి కొట్టాలన్నారు. కేసీఆర్ ప్రకటించిన పథకాల వైఫల్యాలను ఎండగడుతూ,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రజలకు ఏమి చేస్తుందనీ, ఆరు గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి తీసకవెళ్లే బాధ్యత కార్యకర్తల పై ఉందన్నారు. వేములవాడ నియోజకవర్గంలో ప్రతి ఇంటింటికి మూడు సార్లు తిరిగి, ఓట్లు అభ్యర్థించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆది శ్రీనివాస్‌ను భారీ మెజార్టీతో గెలిపించి, అసెంబ్లీకి పంపించే బాధ్యత కార్యకర్తలపైనా ఉందన్నారు. అనంతరం వేములవాడ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాట్లాడుతూ గెలిచిన ఓడిన ప్రజల్లోనే ఉన్నానని, కష్ట,సుఖాల్లో ప్రజలకు సేవచేస్తున్నాని అన్నారు. గతంలో గెలిచిన బీఆర్ఎస్ అభ్యర్థి జర్మనీలో ఉండగా, ఇప్పుడు కరీంనగర్ నుంచి ఇక్కడ పరిపాలన చేస్తామని ప్రజల్లో వస్తున్నారని, ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలన్నారు. ఒక్కసారి ఆవకాశం ఇస్తే, జీవిత కాలం ప్రజలకు సేవకే అంకితం అవుతానని ఆది శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ఫిరోజ్ పాషా, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్‌రెడ్డి,చేపూరి గంగాధర్, రుక్మిణి,గోపాల్, ఎల్లయ్య, ఆయా గ్రామాల నుంచి అధిక సంఖ్యలో కార్యకర్తలు,నాయకులు పాల్గొన్నారు.



# విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకోవాలి

**- ఆకునూర్ విద్యార్థులను అభినందించిన ఎస్ఐ జన్ను ఆరోగ్యం**


సైదాపూర్, ప్రభాత వార్త:



విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకోవాలని ఎస్ఐ జన్ను ఆరోగ్యం తెలిపారు. సైదాపూర్ మండల కేంద్రంలోని ఆకునూర్ ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు ఈనెల 13న కరీంనగర్‌లోని అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించిన జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలలో ఆకునూరు విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని సైదాపూర్ ఎస్ఐ జన్ను ఆరోగ్యం తెలిపారు. మండల కేంద్రంలో సైదాపూర్ మండల పక్షాన వాలీబాల్ ఆటను అడి అండర్ - 14 బాలుర, బాలికల విభాగంలో జిల్లా స్థాయిలో మొదటిస్థానాన్ని సాధించిన వాలీబాల్ క్రీడాకారులను అభినందించారు. అనంతరం ఎస్ఐ జన్ను ఆరోగ్యం మాట్లాడుతూ.... జిల్లాస్థాయిలో రాణించడం అభినందనీయమని అన్నారు. తాను ఒక జాతీయ వాలీబాల్ క్రీడాకారునిగా వాలీబాల్ లో రాణించానని, క్రీడాకారులను క్రీడల కోసం ఎలాంటి సహయానికైనా సిద్ధంగా ఉన్నానని అన్నారు. రాష్ట్రస్థాయిలో, జాతీయ స్థాయిలో ప్రతిభను కనబరచాలని క్రీడాకారులకు సూచించారు. ఆకునూర్ వ్యాయామ ఉపాధ్యాయుడు భక్తు రాజ్ కుమార్ వాలీబాల్ పట్ల ఉన్న శ్రద్ధ పట్ల ఆకునూర్ విద్యార్థులు వాలీబాల్ లో రాణిస్తున్నారని అన్నారు. సెలవు దినాలలో సైతం రాజ్ కుమార్ విద్యార్థులకు వాలీబాల్ ఆటను నేర్పిస్తున్నారని, వేసవి కాలంలో సైతం వేసవి కాలం శిక్షణ శిబిరాన్ని నిర్వహించి విద్యార్థులు వాలీబాల్ లో రాణించేలా చక్కటి శిక్షణ ఇచ్చారని అన్నారు. గ్రామీణ ప్రాంతంలోని విద్యార్థులు సైతం వాలీబాల్ లో రాణిస్తున్నందుకు ఆనందంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. ఆకునూర్ పాఠశాలలో జరిగే ప్రతి వాలీబాల్ క్రీడా కార్యక్రమాలకు రాజ్‌కుమార్ ఆహ్వానం మేరకు హజరయ్యానని అన్నారు. తనకు స్పోర్ట్స్ కోటా ద్వారానే ఎస్ఐ ఉద్యోగం లభించిందని, విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకుని జాతీయ స్థాయిలో రాణించి ఉద్యోగాలు సాధించుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడు భక్తురాజ్ కుమార్, వాలీబాల్ క్రీడాకారులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొనారు.

# దుర్గా దేవికి హారం కానుకగా ఇచ్చిన దంపతులు

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :



మెట్‌పల్లి పట్టణానికి చెందిన మేఘన డ్రెస్సెస్ యాజమాని రుద్ర కుబేరస్వామి-లక్ష్మి దంపతులు త్రిశక్తి దేవాలయంలోని దుర్గాదేవికి 27 గ్రా.ల బంగారు హారాన్ని, బంగారు బొట్టుబిళ్ళను కానుకగా మంగళవారం అందజేశారు. కాగా పురోహితులు విధమౌళి శర్మ, సాకేత్, పాండేలు హారానికి ప్రత్యేక పూజలు చేసి అమ్మవారికి అలంకరించి, కుబేరస్వామి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి అధ్యక్షుడు ద్యావనపల్లి రాజారాం, గుజ్జెటి శ్రీనివాస్, అన్నం నాగరాజు, సముద్రాల భానుమూర్తి, బేతు భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సభకు భారీగా తరలిననాయకులు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



సిరిసిల్ల జిల్లా కేంద్రంలో మంగళవారం ముఖ్యమంత్రి తలపెట్టిన ప్రజా ఆశీర్వాద సభకు గంభీరావుపేట మండలం నుండి నాయకులు, ప్రజలు భారి ఎత్తున తరలివెళ్లారు. మండల కేంద్రంలో మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ కటకం శ్రీధర్‌పంతులు ఆధ్వర్యంలో పలువురు భారిగా సభకు తరలివెళ్లారు. స్థానిక అమరవీరుల స్థూపం ఎదుట ముందుగా బైక్ ర్యాలీ నిర్వహించి, సీఎంకు అనుకూలంగా నినాదాలు చేశారు. అనంతరం సభకు తరలివెళ్లారు. ఆయన వెంట వార్డు సభ్యులు రెడ్డిమల్ల రాజనర్సు తో పాటు పలువురు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని పలు గ్రామాల నుండి నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున సీఎం సభకు తరలివెళ్లారు.

## రాజన్న సిరిసిల్ల వార్త

# సీపీఐ పార్టీ ఎన్నికల్లో బరిలో ఉంటుంది

**సీపీఐ నాయకుడు బోయిని తిరుపతి**

మానకొండూర్, ప్రభాతవార్త :



కాంగ్రెస్ పార్టీతో సీపీఐ పొత్తులు కుదరని యెడల మానకొండూర్‌లో సీపీఐ పార్టీ బరిలో ఉంటుందని సీపీఐ నాయకుడు బోయిని తిరుపతి అన్నారు. మంగళవారం మండలకేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో తిరుపతి మాట్లాడుతూ మానకొండూర్ నియోజకవర్గంలో కేశవపట్నం, మానకొండూర్ మండలాల్లో కమ్యూనిస్టులు అత్యధిక గ్రామాల్లో కార్యకర్తలు, అభిమానులు ఉన్నారని, తిమ్మాపూర్ బెజ్జంకి, గన్నేరువరం ఇల్లంతకుంట నాటి కమ్యూనిస్టులు అభిమానులు కమ్యూనిస్టు పార్టీకి మద్దతు పలికేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారని తెలిపారు. నియోజకవర్గంలో సుమారు 20వేల ఓటు బ్యాంకుతో ఎన్నికల్లో బరిలో దిగేందుకు సీపీఐ సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు బండ రాజిరెడ్డి, కేశవపట్నం మండల కార్యదర్శి పిట్టల సమ్మయ్య, సహాయ కార్యదర్శి కన్నం సదానందం పాల్గొన్నారు.

# అర్హులైన అందరికీ బీసీబంధు ఇవ్వాలి

**-బీసీ సంక్షేమసంఘం మండల అధ్యక్షుడు సతీష్**

మానకొండూర్, ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన అందరికీ బీసీబంధు అందజేయాలని బీసీ సంక్షేమ సంఘం మానకొండూర్ మండల అధ్యక్షుడు ముక్కెర సతీష్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కొండపల్కల గ్రామంలో బీసీ సంక్షేమ సంఘం నూతన కమిటీని నియమించారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలుచేసిన పథకాలను పార్టీలకతీతంగా అర్హులైన పేదవారికి అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి, ఉపాధ్యక్షుడు చేర్ల శ్రీనివాస్, సాయి, వేణు, నాగరాజు, వినోద్, అంజి, శ్రీరాం, రవి, బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా బతుకమ్మ సంబరాలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. కళాశాలకు చెందిన విద్యార్థినిలు బుతుకమ్మవేడుకలలో పాల్గొని బతుకమ్మ ఆట ఆడారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వెంకటనాయక్ అధ్యాపక బృందంలతో పాటు పలువురు విద్యార్థినిలు పాల్గొన్నారు.

## చెక్‌పోస్టును, సైనిక్‌స్కూల్‌ను
# సందర్శించిన జేసి

**చొప్పదండి ప్రభాతవార్త:** చొప్పదండి మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామంలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును, రుక్మాపూర్ సైనిక్ పాఠశాలను కరీంనగర్ జేసి ప్రపుల్‌దేశాయి సందర్శించారు. ఈ మేరకు ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనికి చేయాలని పోలీసులను అదేశించారు. ఎన్నికల సమయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైనిక్ పాఠశాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఎసిపి కరుణాకర్‌రావు, మండల తహసీల్దార్ జక్కని నరేందర్, సిఐ గోపతి రవీందర్, ఎస్సై ఉపేంద్రచారి, ఎంపిడిఒ స్వరూప, తదితరులు పాల్గొన్నారు.



## రుక్మాపూర్ పాఠశాలను సందర్శించిన
# ట్రైనీ ఐఎఎస్‌లు

**చొప్పదండి ప్రభాతవార్త:** మండల పరిధిలోని రుక్మాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ట్రైనీ ఐఎఎస్ అధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా ఆరుగురు ఐఎఎస్‌లు సందర్శించి పాఠశాల సౌకర్యాలను పాఠశాలకు సంబందించిన విద్యా సంవత్సరపు ఆక్టీవిటిలను ప్రధానోపాధ్యాయులను అడిగి తెల్సుకున్నారు. పాఠశాల అవరణలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ట్రైని ఐఎఎస్‌లు చైనిస్ వర్షిణి, వికాస్ గుప్తా, దీపక్‌రాజ్, పునరీతు, శర్మగాయత్రి, మీనా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. రఘుకిషోర్, సిఆర్‌పి సురేందర్, తదితరులు పాల్గొన్నారు.




# తొమ్మిదేళ్ల పాలనలో ఉద్యోగాలు,విద్య,వైద్య,రైతాంగం నిర్వీర్యం

- బిఆర్ఎస్ అన్ని వర్గాలను మోసం చేసింది
- కాంగ్రెస్ ఆరు గ్యారంటీలపై ప్రజల్లో మంచి స్పందన - పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** బిఆర్ఎస్ తొమ్మిదేళ్ల పాలనలో ఉద్యోగాలు, విద్యా, వైద్యం, నిర్వీర్యం, అయ్యాయని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ప్రభుత్వంపై మండిపడ్డాడు. జగిత్యాల టౌన్, జగిత్యాల అర్బన్, రూరల్, రాయికల్, సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల్లో జీవన్‌రెడ్డి కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలతో కలిసి విస్తృతంగా తిరుగుతూ ఆరు గ్యారంటీలు గూర్చి ప్రజలకు వివరిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న ప్రజలకు చేరువవుతున్నారు. బిఆర్ఎస్ 10 ఏళ్ల పాలనలో నిరుద్యోగులు, యువకులు, రైతులు, ఉద్యోగులు, మహిళలు, పేదలకు చేసిందేమి లేదంటూ అన్నివర్గాలను మోసం చేసిందంటూ విమర్శిస్తూ ఒక్కసారి కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వాలని జీవన్‌రెడ్డి ఓట్లు అభ్యర్థిస్తున్నారు.ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల రాష్ట్రంగా చేసిన ముఖ్యమంత్రి కెసిఆర్‌కు ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని ఓటర్లను కోరుతున్నారు.ఒక్క కొత్తరేషన్ కార్డు ఇవ్వలేదని,నాలుగున్నర ఏళ్లల్లో ఒక్క ఫించన్ కొత్తది మంజూరు చేయలేదని,పేదలకు ఇళ్ల నిర్మాణం చేపట్టలేదని,ఉద్యోగాల భర్తీ చేయలేదని,రైతుల ధాన్యం కొనుగోలు విషయంలో,కల్లాల వద్ద అరిగోస పెట్టుకున్నాడని,ధరణి పోర్టల్‌తో రైతుల మధ్య కొట్లాటలు పెట్టిన కెసిఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించాలని కోరుతూ జీవన్‌రెడ్డి ఎన్నికల ప్రచారం చేస్తూ ఓటర్లను ఆకర్షిస్తున్నారు.జగిత్యాల నియోజకవర్గంలో



ఇంటింటా ప్రచారం చేస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే సోనియాగాంధీ ప్రకటించిన అన్నివర్గాలకు ఉపయోగపడే విధంగా ఉన్న ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతామని, ఇప్పటికే కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో అమలు చేస్తున్నామని జీవన్‌రెడ్డి వివరిస్తూ ముందుకెళ్తున్నారు. ఆరు గ్యారంటీలకు ప్రజల్లో మంచి స్పందన లభిస్తోంది. బిసిబంధు,మైనార్టీ బంధు,దళితబంధు బిఆర్ఎస్ నాయకులు చెప్పిన వారికే,అనుచరులకే ఇస్తున్నారని ఎమ్మెల్సీకి చెప్పుకోగా కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాజకీయాలకతీతంగా అందరికీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందే విధంగా చూస్తానని భరోసా ఇస్తున్నారు.

# ప్రజలు ఆదరించిన కాంగ్రెస్ మ్యానిఫెస్టోను కాపి కొట్టిన బిఆర్ఎస్

- మ్యానిఫెస్టోలో పెట్టే ముందు ఆచరించి చూపాలి
- మ్యానిఫెస్టో కమిటి చైర్మన్ శ్రీధర్‌బాబు

**మంథని - ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీ పథకాలను ప్రజలు ఆదరించి ఆక్కున చేర్చుకున్నారని నిఘావర్గాల ద్వార తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ అవే పథకాలను కాపి కొట్టి తమ మ్యానిఫెస్టోను ప్రకటించటం సిగ్గుచేటని టిపిసిసి మ్యానిఫెస్టో కమిటీచైర్మన్ మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు అన్నారు. మంగళవారం మంథని పట్టణంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ 6గ్యారెంటీ పథకాలను సోనియాగాంధీ ప్రకటించిన తరువాత తెలంగాణ ప్రజలు ముఖ్యంగా మహిళలు మనస్ఫూర్తిగా ఆదరించారని వీటిలో మహలక్ష్మి పథకం, ఇల్లులేని వారి ఇందిరమ్మ ఇల్లు లాంటి పథకం, విద్యుత్‌ఛార్జ్ ల పెంపును దృష్టిలో పెట్టుకొని 200 యునిట్ల ఉచితంగా ఇవ్వటంతో పాటు విద్యార్థులకు చదువులకు ఇబ్బందులు ఏర్పడకుండా ఉండటానికి యువవికాసం కింద ఆర్థికంగా బారం కాకుండా ఉండటానికి విద్యాభరోసా ఏటిఎం కార్డు రూ 5.లక్షల కార్డును అందించటం జరుగుతుందన్నరు. అదేవిధంగా వైద్యపరంగా చేయూత కింద రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద రూ.10లక్షల వరకు ఉచిత వైద్యం అందించే విధంగా పెన్షన్ డబుల్ చేయటానికి సోనియాగాంధీ ప్రకటించిన పథకాలు అదేవిధంగా మహిళలకు ఉచిత రవాణ సౌకర్యం, గ్యాస్ సిలెండర్ రూ. 500 ప్రకటించగా అవి నేడు ప్రజల్లో మంచి ఆదరణ పొందగా బిఆర్ఎస్ నాయకులు కెటిఆర్, హరీష్‌రావు ఇవి ఆచరణ సాధ్యం కాని హామిలను కాంగ్రెస్ పార్టీ ఇచ్చిందని ప్రజలు వీటిని నమ్మే పరిస్థితి లేదన్నారు. తెలంగాణ ప్రజలపైన ప్రేమ ఉంటే బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో 10సంవత్సరాల నుండి అధికారంలో ఉండి ఎందుకు అమలు చేయలేదన్నారు. సిలెండర్ ధరలను తగ్గించాలని కాంగ్రెస్‌పార్టీ డిమాండ్ చేస్తే అది కేంద్రం చేతిలోఉందని చెప్పిన బిఆర్ఎస్ నేడు ఏవిధంగా రూ. 400 సిలెండర్ ఇస్తుందని ఆయన ప్రశ్నించారు. కౌలురైతుల గురించి బిఆర్ఎస్ పార్టీ ఎందుకు మాట్లాడటం లేదని ఆయన అన్నారు. ఉద్యమకారుల విషయం మ్యానిఫెస్టోలో



చెప్పలేదన్నారు. నిరుద్యోగ భృతి, 3ఎకాల భూమి, డబుల్‌బెడ్‌రూం ఇండ్లు అని చెప్పిన బిఆర్ఎస్ పార్టీ ఇంతవరకు అవి అమలు చేయలేదన్నారు.మళ్లీ బిఆర్ఎస్ పార్టీ ఇచ్చే హామీలను ఎవరూ నమ్మేపరిస్థితిలో లేరన్నారు. కాంగ్రెస్ పార్టీ చెప్పింది చేస్తుందన్నారు. ఉద్యోగులకు ఓపిఎస్ ఇస్తామని, వారికి ఐఆర్ పెంచుతామన్నారు. వారికి నెలజీతం ప్రతినెల 1వ తేదీని వారికి జీతాలు వచ్చే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందన్నారు. నేడు ప్రభుత్వ ఉద్యోగులకు నెల చివరిలో జీతాలు ఇస్తుందని దీనితో వారు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులను బలోపేతం చేయటానికి తాము ప్రణాళిక బద్ధమైన కార్యక్రమాన్ని చేపట్టుతామన్నారు. ఈ సమావేశంలో మంథని ఎంపిపి కొండ శంకర్, మండల పార్టీ అద్యక్షుడు అయిలి ప్రసాద్, జిల్లా కిసాన్‌సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి, జిల్లా కాం గ్రెస్ ఉపాధ్యక్షులు నూకల బానయ్య, జిల్లా ప్రధానకార్యదర్శులు జనగామ నర్సింగారావు, కుడుదుల వెంకన్న, ఆడెపు రమేష్, జిల్లా కార్యదర్శి ఊదరి శంకర్, నర్సాగౌడ్, నాయకులు మంథని సత్యం, రాం రాజశేఖర్, ఎంపిటిసిలు పెండ్రి చైతన్య ప్రభాకర్‌రెడ్డి, గుమ్మడి రాజయ్య, పోతారం సర్పంచ్ జాగరి స్వప్న సదానందంతో పాటు పలువురు పాల్గొన్నారు.

# నాటి అనుచరుడు... నేడు ప్రత్యర్థిగా పోటీ..?

- నాటి ప్రత్యర్థి.. నేడు అనుచరుడిగా.. గులాబి కోటలో కమలం వికసిస్తుందా



**జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** నేటి రాజకీయాలలో.. కుడి ఎడమైతే పొరపాటు ఉందో.. లేదో.. కానీ, నాటి ప్రత్యర్థి.. నేడు అనుచరుడుగా, ఆనాటి అనుచరుడు నేటి ప్రత్యర్థిగా పోటీలో నిలవబోతుండడంతో కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ నియోజకవర్గం, సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం దేశ వ్యాప్తంగా తెరపైకి వస్తున్నది. 2001నుండి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో కల్వకుంట్ల చ ంద్రశేఖర్‌రావుకు, ఈటల రాజేందర్ అత్యంత సన్నిహితుడిగా.. ఉద్యమంలో అన్న.. అంటే తమ్ముడు అని, ఎలాంటి అరమరికలు లేకుండా నాటి రాజకీయాలను అవపోతనం చేసుకుని, ఈ ఇద్దరి నేతలు నాటి ఆంధ్ర రాజకీయాలను తెలంగాణ ఉద్యమంలో కుకటి వేళ్లతో పేకలించారు. 2004 నుండి ఈటల రాజేందర్ 2018 సాధారణ అసెంబ్లీ ఎన్నిక వరకు ముఖ్యమంత్రి కేసిఆర్‌కు, ఈటల రాజేందర్ అనుచరుడుగా, ఆయనకు కుడిభుజంగా రెండోవ స్థానంలో నిలిచాడు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏ ప్రభుత్వ సంక్షేమ పథకం చేపట్టిన రాష్ట్రంలో హుజూరాబాద్ నియోజకవర్గం నుండి ఆ పథకాన్ని ప్రారంభించేవారు. 2018 ఎన్నికలలో రైతుబంధు పట్టదారు పాస్‌పుస్తకం ఆవిష్కరణ హుజూరాబాద్ (శాలపల్లి-ఇందారనగర్) సభలో సాక్షాత్తు ముఖ్యమంత్రి కేసిఆర్ ఈటల రాజేందర్‌ను వేదికపై దగ్గరకు తీసుకుని, ఈటల రాజేందర్ నా తమ్ముడు.. నా కుడిభుజం.. రేపు రెండోవ స్థానంలో ఉంటాడు. అని, నియోజకవర్గ ప్రజానికానికి పరిచయం చేసాడు. ఆనాటి నుండి ఈటల రాజేందర్ మరింత కేసిఆర్‌కు నమ్మినబంటుగా ఉండిపోయాడు. ఆనాడు 2014.. 2018 ఎన్నికలలో గజ్వేల్ నుండి ముఖ్యమంత్రి కేసిఆర్‌పై ప్రత్యర్థిగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఒంటెరు ప్రతాప్‌రెడ్డి పోటిచేసి, ప్రశ్చాన యుద్దమే జరిగింది. 2018 ఎన్నికలలో కేసిఆర్ ప్రతాపరెడ్డిపై ఒక లక్ష 25వేల 444 ఓట్లతో గెలుపొంది. 60.45శాతం ఓట్లతో గెలిచారు. ఆ తరువాత జరిగిన పరిణామాలలో ఒంటెరు ప్రతాపరెడ్డి కేసిఆర్‌తో చేయి కలపడం. నామినేటేడ్ పదవి పొందడంతో ప్రత్యర్థి. నాటి నుండి అనుచరుడిగా మారిపోయారు. 2018లో జరిగిన ఎన్నికల రెండు సంవత్సరాల తర్వాత వరకు ఉన్న ఈటల రాజేందర్, కేసిఆర్ మధ్యన ఎలాంటి మనస్పర్ధలు వచ్చాయో..ఏమో.. ఎక్కడ తేడా వచ్చిందో తెలీదు కానీ, ఈటల రాజేందర్‌కు చివరి క్షణంలో రెండోవ సారి మంత్రి పదవి కేసిఆర్ ఇవ్వడం జరిగింది. ఆ తర్వాత క్రమక్రమేన కేసిఆర్‌కు అనుచరుడుగా.. తమ్ముడుగా ఉన్న ఈటల రాజేందర్ దూరమవుతూ వచ్చాడు. 2018 ఎన్నికలలో హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి, ఈటల రాజేందర్‌ను ఓడించడానికి కొట్లాది రూపాయలు ఇచ్చి కుట్రలు చేసారని నియోజకవర్గంలో పుకార్లు షికార్లు చేసాయి. పలు సందర్భాలలో ఈటల రాజేందర్ కూడా నన్ను ఓడించడానికి ప్రగతిభవన్ నుండి డబ్బు హుజూరాబాద్‌కు అందడం జరిగిందని, అయినప్పటికి హుజూరాబాద్ ప్రజలు నన్ను ఆశీర్వదంచారని ఈటల అన్నారు. 2021 ఆక్టోబర్ ఉప ఎన్నికలలో ఈటల రాజేందర్‌ను రాజకీయంగా మట్టుపెట్టడానికి ప్రగతిభవన్ రాజకీయాలు చేసే కుట్రలకు బిజెపి పార్టీలో చేరిన ఈటల రాజేందర్, బిజెపి పార్టీ అభ్యర్థిగా.. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెల్లు శ్రీనివాస్ యాదవ్ మధ్యన జరిగిన ఎన్నిక దక్షిణ భారతదేశంలోనే అత్యంత ఖరీదైన ఎన్నిక అని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. రేపు జరుగుతున్న అసెంబ్లీ సాధారణ ఎన్నికలలో ముఖ్యమంత్రి కేసిఆర్‌పై గజే ్వల్ నుండి పోటీచేస్తానని, ఇక్కడ హుజూరాబాద్ నుండి పోటీ చేస్తానని ఈటల రాజేందర్ ఇప్పటికి పలుమార్లు ప్రకటించారు. నిన్న జమ్మికుంటలో జరిగిన రాజ్‌నాథ్ సింగ్ బహిరంగసభలో అక్కడి నుండి పోటీ చేస్తా.. ఇక్కడి నుండి పోటీ చేస్తా.. అని ఈటల రాజేందర్ సవాల్ విసరడంతో రాజకీయాలు రసవత్తరంగా మారాయి. ఇంత వరకు గజ్వేల్‌లో ముఖ్యమంత్రి కేసిఆర్‌పై.. ప్రత్యర్థి ఎవరన్నది కాంగ్రెస్ పార్టీ ప్రకటన చేయలేదు. ఈటల రాజేందర్ గజ్వేల్‌లో కేసిఆర్‌ను ఓడిస్తానని, ఆ నియోజకవర్గం నుండి ప్రజలు తనపై ఒత్తిడి తెస్తున్నారని ఈటల వెల్లడించారు. గజ్వేల్‌లో బడుగు, బలహీన వర్గాల ఓటర్లు అధిక సంఖ్యలో ఉన్నారని, అందులో ముదిరాజ్ సామాజిక వర్గాల్లో 40వేల పై చిలుకు ఓట్లు ఉంటాయని, ఎస్సి, ఎస్టి, బిసి, మైనార్టీల ఓట్లు తనకు బేషరతుగా పడుతాయని, గజ్వేల్‌లో కేసిఆర్‌పై పోటీకి తలపడుతానని ఈటల రాజేందర్ దూసుకెళ్తున్నాడు. దీనితో ఆనాడు ప్రత్యర్థిగా ఉన్న.. ఒంటెరు ప్రతాపరెడ్డి నేడు అనుచరుడు అయిపోయాడు.. నాడు అనుచరుడుగా.. తమ్ముడిగా.. కుడిభుజంగా ఉన్న ఈటల రాజేందర్ నేడు ప్రత్యర్థిగా మారడంతో ఈ ఎన్నిక రేపు దేశ వ్యాప్తంగా చర్చానీయాంశంగా మారిపోతుంది. నాడు బిఆర్ఎస్ పార్టీ రాజకీయ వేదికలపై చిరు నవ్వులు చిందించిన.. అన్నదమ్ముళ్లు కేసిఆర్, ఈటల. నేడు రాజకీయంగా వర్గశత్రువులుగా మారిపోయారు. ఈ మార్పు ఏ మంచి చెడులకు దారితీస్తుందో.. వేచిచూడాల్సిందే. గజ్వేల్ గులాబి కోటలో కమలం పువ్వు వికసిస్తుందా..? హుజూరాబాద్ కమలం గూటిలో గులాబి పువ్వ వికసిస్తుందా...? అన్న అంశంపై సర్వత్ర రాజకీయంగా చర్చోపచర్చలు జరుగుతున్నాయి.

# ఓటరుగా నమోదు చేసుకోండి, విధిగా ఓటు హక్కు వినియోగించుకోండి

**- కరీంనగర్ రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ మహేశ్వర్**

**కరీంనగర్ ప్రభాతవార్త:** ఇప్పటివరకు ఓటరుగా నమోదు చేసుకొని అర్హులైన యువత, విద్యార్థులు ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకొని విధిగా ఓటు హక్కు వినియోగించుకోవాలని కరీంనగర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డిఓ మహేశ్వర్ తెలిపారు. మంగళవారం ప్రతిమ ఇనిస్ట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో ఓటరు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. ఇప్పటివరకు ఓటరుగా నమోదు చేసుకొని విద్యార్థులు ఓటర్ నమోదుకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. 30 నవంబర్ 2023 అసెంబ్లీ ఎన్నికలకు పోలింగ్ రేఒజు అయినందున అందరూ ఓటు వేయాలని అభ్యర్థించారు. స్వీప్ నోడల్ అధికారి పిడి మెప్మా బి రవీందర్ సి-విజిల్ యాప్, 1950 ట్రోల్ ఫ్రీ నెంబర్ గురించి వివరించారు. ఎన్నికల సంఘం నిబంధనలకు విరుద్ధంగా ఎక్కడైనా ఎన్నికల ఉల్లంఘనలు జరిగితే వెంటనే సంబంధిత యాప్‌ల ద్వారా తెలియజేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతిమ



ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ డీన్ వివేకానంద, తహసిల్దార్ అనిల్, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.




## మంత్రిగంగులకు బీ ఫామ్ ఇవ్వకపోవడంపై మతలబు ఏంటి ..?

**- ఏఐఎఫ్‌బీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబటి జోజిరెడ్డి**



**కరీంనగర్, ప్రభాతవార్త :** రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్‌కు ముఖ్యమంత్రి కేసీఆర్ బీ ఫామ్ ఇవ్వకపోవడం వెనుక మతలబు ఏంటని ఏఐఎఫ్‌బీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబటి జోజిరెడ్డి అనుమానం వ్యక్తం చేశారు. మంగళవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. ఇటీవల బీఆర్ఎస్ పార్టీ ప్రకటించిన ఎమ్మెల్యే అభ్యర్థులందరికి బీ ఫామ్ అందజేశారని, కానీ మంత్రి గంగుల కమలాకర్‌కు అందజేయలేదని, దానికి కారణం ముఖ్యమంత్రికి వచ్చిన సర్వేలో ఇక్కడి అభ్యర్థి గంగుల కమలాకర్ బలమైన వ్యక్తి కాదని, ప్రత్యామ్నాయ అభ్యర్థిని అన్వేషించే పనిలో అధిష్టానం ఉందన్న ప్రచారం జరుగుతుండడం వల్లేనని అనుమానం వ్యక్త మవుతుందని అన్నారు. కేసీఆర్, కేటీఆర్‌లకు అంత్యంత అప్తుడని చెప్పుకునే మంత్రి గంగులకు బీ ఫామ్ ఇవ్వ కపోవడం కారణం ఆప్తులకు తరువాత ఇస్తారని అనుకుందామంటే మంత్రి కేటీ ఆర్, హరీష్‌రావులకు కూడా బీ ఫామ్ అందజేశారని గంగుల కమలాకర్‌కు ఇవ్వక పోవడం వెనుక బలమైన కారణం ఏదో ఉందన్న భావన వ్యక్తం అవుతుందని అన్నారు.

**మంత్రి కేటీఆర్ సమాధానం చెప్పే రావాలి ...** మంత్రి కేటీఆర్ కరీంనగర్ ప్రజలకు సమాధానాలు చెప్పిన తరువాతే ఇక్కడికి ఓటర్లను అభ్యర్థించేందుకు అడుగు పెట్టాలని డిమాండ్ చేశారు. ప్రధానంగా కరీంనగర్ నగరానికి శోభాయమానమని చెప్తున్న తీగల వంతెన నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలకు తిలోధకాలు ఇచ్చారని, దీంతో ఈ వంతెనపై పగుళ్ళు వచ్చి అందరికి కనిపిస్తున్నా పైపై మెరుగులు దిద్దుతూ కాలం వెల్లదీస్తున్నది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. గతంలో వంతెన అప్రోచ్ రోడ్డుపై పగుళ్ళు తేలాయని, సైడ్‌వాల్స్ పగిలిపోయాయని వెలుగులోకి తీసుకువస్తే సోషల్ మీడియా వేదికగా ప్రతిపక్ష పార్టీల వారిని ఇష్టారీతిన దూషించారని మండిపడ్డారు. క్వాలిటీ విషయంలో కాంప్రమైజ్ కాలేదని చెప్తున్న అధికార పార్టీ నాయకులు మరోసారి తీగల వతెన పరిస్థితి ఎలా తయారైందో గమనించాలని కోరారు. ఇందుకు బాధ్యులు ఎవరనన విషయంపై మంత్రి కేటీఆర్ సమాధానం చెప్పాలన్నారు. అలాగే కరీంనగర్ మైనార్టీ సమూహానికి సంబంధించిన వక్ఫ్‌బోర్డు ఆస్తుల ఆక్రమణ విషయంలోను కేటీఆర్ తమ వైఖరి ఏంటో వెలిబుచ్చాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మరో వైపున బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల రాజకీయాల కోసం ఉపయోగించిన తీగలగుట్టపల్లి రైల్వే ఫ్లై ఓవర్ విషయంలో కూడా మంత్రి కేటీఆర్ ఇక్కడి సమాజానికి సమాధానం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఈ ఆర్వోబిని రీ డిజైన్ చేయడానికి కారణాలు ఏంటి అని, కమర్షియల్ ప్రాంతం ఉన్న కరీంనగర్ వైపునకు ఎక్కువ శాతం నిర్మాణం చేపట్టాలని, నాన్ కమర్షియల్ ఏరియాగా ఉన్న తీగలగుట్టపల్లి ప్రాంతం వైపు తక్కువ దూరం నిర్మాణం చేయాలని ప్రతిపాదనలు చేయడానికి కారణం ఏంటో కరీంనగర్ ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందని, కరీంనగర్‌లో జరిగే బహిరంగ సభకు హాజరవుతున్న మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఈ అంశాలపై సమగ్రంగా కరీంనగర్ ప్రజలకు వివరించిన తరువాతే ఇక్కడి బీఆర్ఎస్ అభ్యర్థికి అనుకూలంగా ప్రచారం చేయాలని కోరారు.

# రాష్ట్ర స్థాయి ఎస్‌జీఎఫ్ వాలీబాల్ పోటీలకు పారమిత విద్యార్థి ఎంపిక

**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** అక్టోబర్ 19 నుండి 21 తేదీలలో రాష్ట్ర పాఠశాలల క్రీడా సమైఖ్య వారి ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ జిల్లాలో జరుగనున్న 67 రాష్ట్రస్థాయి వాలీబాల్ అండర్ 17 బాలుర విభాగంలో పారమిత మంకమ్మతోట ఉన్నత పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థి పతాకాల అశ్విత్ ఎంపికయ్యాడని పారమిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాజీ తెలిపారు. ఇటీవల ఉమ్మడి కరీంనగర్ జిల్లా పాఠశాలల క్రీడా సమైఖ్య వారి ఆధ్వర్యంలో సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వాలీబాల్ పోటీలలో పతాకాల అశ్విత్ అండర్ 17 బాలుర విభాగంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో నుండి అత్యున్నత ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా పారమిత పాఠశాలల అధినేత డాక్టర్ ఇనుగంటి ప్రసాదరావు అశ్విత్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించిన పతకాల అశ్విత్‌ను పారమిత పాఠశాలల డైరెక్టర్లు వినోద్‌రావు,



హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, ఏస్ఓడి తిరుపతిరావు, సమన్వయ కర్తలు, వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీను నాయక్, సాగర్, ఉపాధ్యాయులు అభినందించారు.

# ఫ్రీ రిపబ్లిక్‌డే పరేడ్‌కు అల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాల వాలంటీర్ ఎంపిక

**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** ఢిల్లీలో నిర్వహించే గణతంత్ర వేడుకల పరేడ్‌లో పాల్గొనేందుకు నవంబర్ 1 నుంచి 10 వరకు విజయవాడలోని కె.ఎల్ యూనివర్సిటీ మంగళగిరిలో జరిగే ఫ్రీ రిపబ్లిక్ పరేడ్ శిక్షణ శిబిరానికి అల్ఫోర్స్ మహిళా డిగ్రీ, పీజీ కళాశాల, ఎన్ఎస్ఎస్ వాలంటీర్ కుమారి, పంజాల మెఘన ఎంపికైనట్లు కళాశాల కరెస్పాండెంట్ వి.రవీందర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థినికి పుష్పగుచ్ఛం ఇచ్చి కళాశాల కరెస్పాండెంట్ వి.రవీందర్‌రరెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎన్ఎస్ఎస్ వ్యక్తిత్వ వికాసానికి ఎంతగానో తోడ్పడుతుందని, మంచి క్రమశిక్షణ అవడుతుందని, నాయకత్వ లక్షణాలు అభివృద్ధి చెందుతాయని, ఎన్ఎస్ఎస్ ద్వారా మంచి సేవా దృక్పతం అవడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గోలి శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.విజయలక్ష్మి,



జి.చంద్రశేఖర్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు ఎన్.ఐలయ్య, ఎన్.రజిత, అధ్యాపకులు పాల్గొన్నారు.

## మూడు గంటలకే మూసుకున్న పశు వైద్య శాల

**- ముత్తారం పశు వైద్యశాల వైద్యుల పని తీరుకు ఇదే నిదర్శనం**

**- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న మండల ప్రజలు**

**ముత్తారం, ప్రభాతవార్త:** ముత్తారం మండల కేంద్రంలోని ప్రాథమిక పశు వైద్య కేంద్రం మధ్యాహ్నం 3గంటలకే మూసుకుంది. పశు వైద్యాధికారులు క్రమం తప్పకుండా ప్రజలకు అందుబాటులో ఉండి పశువులకు వైద్యం చేయాల్సి ఉండగా, దూర ప్రాంతాల నుంచి చుట్టపు చూపుగా వస్తూ పోతుంటారు. మంగళవారం మధ్యాహ్నం సమయంలో పశు వైద్య శాలకు తాళం వేసి ఉంది. అక్కడికి పశువైద్యం కోసం వారు వైద్యులు లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తూ వెళ్లిపోయారు. ముత్తారం పశు వైద్యశాల తలుపులు మూడు గంటకే మూసుకుపోవడంతో వైద్యుల పని తీరుకు ఇదే నిదర్శనం. సమయ పాలన పాటించకుండా ఇష్టం వచ్చినట్లు తాళాలు వేసి, మూసివేసి వెళ్లిపోవడంతో మండల ప్రజల నుంచి ఆగ్రహం వ్యక్తం అవుతుంది. దీనిపై పశు వైద్యాధికారులు స్పందించి, సదరు పశువైద్యులపై, సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.




## ఎన్నికల నిర్వహణలో సహాయ వ్యయ పరిశీలకులదే కీలక పాత్ర

**- జిల్లా సహకార అధికారి రామానుజాచారి**




**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** ఎన్నికల నిర్వహణలో వ్యయ పరిశీలకులదే కీలక పాత్ర అని జిల్లా సహకార అధికారి రామానుజాచారి అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని ఎన్ఐసిలో సహాయ వ్యయ పరిశీలకులు, అకౌంటింగ్ బృందాలు, ఆడిట్ బృందాల శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల వ్యయాన్ని క్షుణ్ణంగా పరిశీలించుటకు మెలకువలు, విధానాలను తెలుసుకొని ఉండాలని, ఎన్నికలలో పాల్గొనే ఒక అభ్యర్థి రూ.40 లక్షలకు మించకుండా ప్రచారం కొరకు వెచ్చించవచ్చని, భారత ఎన్నికల సంఘం నిర్ణయించిన మేరకు వ్యయ పరిశీలన పకడ్బందీగా జరిగేలా చూడాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఆడిట్ విధానంపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ అధికారి పద్మావతి, నెహ్రూ యువ కేంద్రం కోఆర్డినేటర్ రాంబాబు, జిల్లా విద్యాధికారి జనార్ధన్‌రావు, కో ఆపరేటివ్ అధికారి మనోజ్ కుమార్, పరిశ్రమల శాఖ అధికారి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌జిఈఐ అంతర్ జిల్లా స్థాయి వాలీబాల్‌లో సత్తా చాటిన తేజస్ జూనియర్ కాలేజీ విద్యార్థి

**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** ఎస్‌జీఎఫ్ఐ(స్కూల్ ఫెడ్సెషన్ ఆఫ్ ఇండియా) వారు అంతర్ జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలను ఇల్లుంత కూంటలో నిర్వహించారు. అందులో వివిధ జిల్లాల నుండి విద్యార్థులు పాల్గొన్నగా కరీంనగర్ నుండి తేజస్ జూనియర్ కాలేజీ విద్యార్థి హరికృష్ణ వాలీబాల్ క్రీడాలో అంతర్ జిల్లా స్థాయి నుండి జిల్లా స్థాయికి ఎంపిక అయ్యాడు. జిల్లా స్థాయికి ఎంపిక అయిన హరికృష్ణను తేజస్ జూనియర్ కాలేజ్ డైరెక్టర్ సిహెచ్.సతీష్ రావు అభినందించారు.



# హుజురాబాద్ గడ్డమీద గులాబీ జెండా ఎగురవేయాలి

**ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి**

**జమ్మికుంట, ప్రభాత వార్త:**



హుజురాబాద్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల వలె పనిచేయాలని, పార్టీ గెలుపే లక్ష్యంగా అందరం కలిసికట్టుగా పనిచేసి సిఎం కేసీఆర్ కు హుజురాబాద్ గెలుపును బహుమ తిగా ఇవ్వాలని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి అన్నారు. మంగళవారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో ఆయన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విప్, ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న సందర్భంగా నియోజక వర్గంలోని గ్రామ గ్రామాన ముఖ్య కార్యకర్తలను కలుస్తూ విప్, ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి బిజీబిజీగా ఉన్నారు. ఎవరు అవునన్నా కాదన్నా మూడవసారి హ్యాట్రిక్ సిఎం కేసీఆర్ అని, రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం ఉండి నియోజక వర్గంలో వేరే పార్టీ ఎమ్మెల్యే ను గెలిపించుకుంటే గత రెండున్నర సంవత్సరాలుగా ఎలాంటి పరిస్థితి ఉందో ఆ పరిస్థితి తెచ్చుకోవద్దని గుర్తు చేశారు. తను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే 1000 కోట్ల బడ్జెట్ తో 5 సంవత్సరాలలో మీకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుంటే భవిష్యత్తులో మళ్ళీ ఓటు అడుగనని కార్యకర్తలకు హామీ ఇచ్చారు. రాబోయే ఎన్నికల్లో కలిసి కట్టుగా పనిచేసి హుజురాబాద్ నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగురవేసి కేసీఆర్ కి బహుమతి ఇవ్వాలని కార్యకర్తలని మరోసారి కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ దేశిని స్వప్న కోటి, వార్డు కౌన్సిలర్లు బొంగోని వీరన్న, మారేపల్లి బిక్షపతి, మేడిపల్లి రవీందర్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిజెపి ఎన్ని కుట్రలు చేసిన గెలిచేది బిఆర్ఎస్ పార్టీనే..

**ఎస్సి కార్పోరేషన్ మాజీ చైర్మన్ శ్రీనివాస్**

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**



రాష్ట్రంలో బిజెపి ఎమ్మెల్యేలు, ఎంపీలు ప్రజలను ఎన్ని ప్రలోభాలకు గురిచేసిన రాష్ట్రంలో మూడోవసారి ముఖ్యమంత్రి అయ్యేది కేసిఆర్ అని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి, మాజీ ఎస్సి కార్పోరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం హుజురాబాద్ పట్టణం లోని సిటీ సెంటర్ హాల్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బండ శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో సిఎం కేసిఆర్ అన్ని వర్గాల ప్రజల అభివృద్దే ధ్యేయంగా సంక్షేమ పథకాల అమలు చేస్తూ రాష్ట్రాన్ని ముందుకు తీసుకువె ళ్తున్నారని, అన్ని వర్గాల ప్రజలకు సేవ చేస్తున్న ఏకైక వ్యక్తిగా అందరి ఆధారాభిమానాలు చురగొంటు న్నారని బండ శ్రీనివాస్ అన్నారు. నిన్న జమ్మికుంట సభలో సిఎం కేసిఆర్‌ను బిజెపి ఎమ్మెల్యే ఈటల విమర్శించడం అయన స్థాయికి సరికాదన్నారు. కేసిఆర్ దయాదాక్షిన్యాయాలతో రాజకీయంగా గుర్తింపు పొంది నేడు అయన స్థాయిని మరిచి విమర్శిస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరని గ్రామాల్లో తిరగనీయకుండా అడ్డుకుంటారని మాజీ ఎస్సి కార్పోరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ హెచ్చరించారు. ఉప ఎన్నికల నుండి నేటి వరకు నియోజకవర్గంలో తట్టెడు మన్ను పోయని ఎమ్మెల్యే ఈటల,పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్ ఏ పనులు చేయలేకపోయారన్నారు. బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులే.. పాడి కౌశిక్‌రెడ్డిని ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపిస్తారని బండ శ్రీనివాస్ అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నేతలు వద్దినేని రవీందర్‌రావు, పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, సంగెం ఐలయ్య, మండల అధ్యక్షుడు దాసరి రమణారెడ్డి, సర్పంచ్ ఎల్లయ్య, సదయ్య, కుమార్, కిరణ్‌కుమార్, తిరుపతి, మొలుగూరి ప్రభాకర్, ఒంటెల రాజిరెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

# ప్రతీ కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేయాలి

**ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి..**

**ప్రభాతవార్త, ఇల్లందకుంటః**

ఇల్లందకుంట మండలంలోని చిన్నకోమటిపల్లి, టేకుర్తి, గడ్డివానిపల్లి, మర్రివానిపల్లి, సీతంపేట గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్ఎల్‌సి కౌశిక్ రెడ్డి నాయకులను, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతీ కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేయాలని వారికి దిశానిర్ధేశం చేశారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైనందున నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పనిచేస్తూ బీఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అలాగే బీఆర్ఎస్ మానిఫెస్టోని ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలకు ప్రభుత్వం పట్ల నమ్మకం ఏర్పడేలా చేసి ఈ ఎన్నికలలో పార్టీ విజయానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. నాయకులు ఒక నిర్థిష్ట ప్రణాళికను ఏర్పాటు చేసుకొని ప్రజలతో మమేకమై వారిని పార్టీకి దగ్గర చేసి పార్టీ విజయానికి దోహదపడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సరిగొమ్ముల పావని వెంకటేష్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటీసిలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**విప్ పాడి కౌశిక్ రెడ్డి..**

**కమలాపూర్, ప్రభాత వార్త:**

బిఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్సీ, విప్ పాడి కౌశిక్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కమలాపూర్ మండలం భీంపల్లి, కన్నూరు, కొత్తపల్లి గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఎమ్మెల్సీ, విప్ పాడి కౌశిక్ రెడ్డి నిర్వహించారు. భీంపల్లిలో బిజెపి పార్టీ నుండి కార్యకర్తలు అధిక సంఖ్యలో ఎమ్మెల్సీ, విప్ పాడి కౌశిక్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. అదే విధంగా కన్నూరు గ్రామంలోని ముదిరాజ్ కులస్థులు కౌశిక్ రెడ్డి సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారిని కండువా కప్పి సాదారంగా ఎమ్మెల్సీ ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ, విప్ పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సిఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను, రాష్ట్ర అభివృద్ధిని చూసి కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలోకి చేరుతున్నారని అన్నారు. క్షేత్రస్థాయిలో ప్రచారం నిర్వహించి సంక్షేమ పథకాల లబ్ధిదారులను స్వయంగా కలిసి మాట్లాడాలని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ విజయం సాధించడం ఖాయమని, మూడోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి కావడాన్ని ఎవరు అడ్డుకోలేరని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తక్కల్లపల్లి సత్యనారాయణ రావు, ప్రదీప్ రెడ్డి, ఇంద్రసేనా రెడ్డి, నాయకులు దుర్వేశ్, రాజ్ కుమార్ పాల్గొన్నారు.



## హుజూరాబాద్ వార్త

# ప్రమాదవశాత్తు పారిశుద్ధ్య కార్మికునికి గాయాలు

**జమ్మికుంట, ప్రభాత వార్త:**



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లిలో పారిశుద్ధ్య కార్మికునిగా విధులు నిర్వహిస్తున్న జమ్మికుంట మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుడు అంబాల మొగిళి కొత్తపల్లిలో పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తుండగా ద్విచక్ర వాహనం ఢీకొన్న సంఘటనలో పారిశుద్ధ్య కార్మికుడు మొగిళికి గాయాలయ్యాయి. ప్రమాద సంఘటనపై జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు వెంటనే స్పందించి గాయాలపాలైన పారిశుద్ధ్య కార్మికుడు మొగిళిని జమ్మికుంటలోని ఒక ప్రైవేట్ హస్పటల్ లో చేర్పించి దగ్గరుండి వైద్య చికిత్స చేయించారు.

# మాల మహానాడు గ్రామాల కమిటీల ఎన్నిక

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండలంలోని కనగర్తి, పోతిరెడ్డిపల్లి గ్రామాల మాల మహానాడు గ్రామాల నూతన కమిటీలను మంగళవారం మండల అధ్యక్షుడు కర్నె నర్సయ్య, ఉపాధ్యక్షులు సమిళ్ళ చిట్టి, ప్రధాన కార్యదర్శి ఎడ్ల శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు ప్రేమానందం, పోతుల రత్నంల నూతన గ్రామ కమిటీలను ఎన్నుకున్నారు. కనపర్తి అధ్యక్షునిగా మహేత్ అనిల్, ఉపాధ్యక్షునిగా కర్నె తిరుపతి, ప్రధానకార్యదర్శిగా కర్నె సతీష్, సంయుక్త కార్యదర్శిగా సుంక భాస్కర్, కోశాధికారిగా బుద్దుల జలపతి, ప్రచార కార్యదర్శిగా కాసర్ల జగన్, సలహాదారు రాంచందర్, సోషల్ మీడియా సెక్రటరీ కర్నె వినయ్ లు కాగా పోతిరెడ్డిపల్లి నుండి గౌరవ అధ్యక్షునిగా పానుగంటి సమ్మయ్య, అధ్యక్షునిగా పానుగంటి మధుకర్, ఉపాధ్యక్షునిగా పానుగంటి మల్లేష్, ప్రధాన కార్యదర్శిగా పానుగంటి రాజు, కోశాధికారిగా పానుగంటి పరశురాములు, ప్రచార కార్యదర్శిగా రాంచందర్, సలహాదారుగా పానుగంటి వీరాస్వామితో కమిటి సభ్యులను ఎన్నుకోబడ్డారు.

# చాణక్య డిగ్రీ కళాశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**జమ్మికుంట, ప్రభాత వార్త:**



జమ్మికుంట పట్టణంలోని చాణక్య డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ సంస్కృతి సంప్రాదాయమైన బతుకమ్మ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళలకు అత్యంత ప్రీతిపాత్రమైన బతుకమ్మను విద్యార్థినిలు గునుగు, బంతి, చామంతి, తంగేడు పూలతో అలంకరించి పూజించారు. అంతేకాకుండా ప్రతి సంవత్సరం అన్ని రకాల ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు దప్పేట విజయ రవీందర్, బండి ప్రభాకర్, శ్రీనివాస్, కె. విజేందర్ రెడ్డి, సిహెచ్ చిరంజీవి, సిహెచ్ శివ, కళాశాల ప్రిన్సిపాల్ వి. వంశీకృష్ణ, అధ్యాపక బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన ముగ్గురు బిఆర్ఎస్ కార్పొరేటర్లు

- మాజీ మంత్రి శ్రీధర్‌బాబు, రాజ్‌ఠాకూర్ సమక్షంలో చేరిక
- ఎమ్మెల్యే విధానాలు నచ్చక పార్టీని వీడుతున్నట్లు ప్రకటన
- అవినీతి, అక్రమాల వల్ల చందర్ ప్రజలు పార్టీ శ్రేణులలో అసహ్యం
- విలేకరుల సమావేశంలో బహిరంగంగా అభియోగాలు
- బిఆర్ఎస్ పార్టీకి నిజంగా నష్టమే

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం ఎమ్మెల్యే, జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ అవినీతి, అక్రమాలు, పార్టీ కార్పొరేటర్లకు కనీస గౌరవం ఇవ్వకుండా నిర్లక్ష్యానికి గురి చేస్తున్నందుకు ఆ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ముగ్గురు కార్పొరేటర్లు ప్రక టించారు. ఈ మేరకు మంగళ వారం గోదా వరి ఖని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో 15వ డివిజన్ కార్పొరేటర్ శంకర్ నాయక్, 21వ డివిజన్ కార్పొరేటర్ అమిన్ ఫాతిమా సలీం, 46వ డివిజన్ కార్పొరేటర్ పాతపల్లి లక్ష్మి ఎల్లయ్య యాదవ్‌లు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని మాట్లా డారు. ఈ సంద ర్భంగా వారు మాట్లా డుతూ ఎమ్మెల్యే అవినీతి, అక్రమాల గురించి మాట్లాడారు. తమ ను మేము ప్రాతినిధ్యం వహిస్తున్న డివిజన్‌లో మరో నాయకుడిని ఇన్‌ఛార్జిగా నియమించి, మమ్మల్ని అవ మాన పరచడం దళిత బంధు, మైనారిటీ బంధు, బిసి బంధు, గృహలక్ష్మి లాంటి పథకాలలో డివిజన్ ప్రతినిధి ఇచ్చిన ప్రతిపాదనలు కాదని, వేరే వారికి తమకు తెలియకుండానే లిస్టును తయారు చేయడం, తమను అవమానానికి గురి చేసిందని వాపోయారు. ఇక సీనియర్ అనే కనీస గౌరవం ఇవ్వకుండా అనేక రకాలుగా మానసిక క్షోభకు గురి చేశారని ఎమ్మెల్యేను నిందించారు. 2018లో కోరుకంటి చందర్ ఎమ్మెల్యేగా పోటీ చేసిన సమయంలో దాదాపు దారు నెలల పాటు కష్టపడి స్వయంగా డబ్బులు ఖర్చు చేసుకొని ఆయన గెలుపునకు కృషి చేశానని, గెలుపొందాక తనను దూరం పెట్టి అవమానాల పాలు చేశారని ఎమ్మెల్యేపై తీవ్ర అభియోగాలు చేశారు. తనను రాజకీయంగా ఎదగకుండా అడుగడుగునా అడ్డుపడ్డాడని ఆరోపించారు. మొదలు మేయర్ చేస్తానని, కనీసం తనను కార్పొరేటర్‌గా కూడా పోటీ చేయకుండా చేశాడని ఆరోపించచారు. తనను కెటిఆర్ రుడా చైర్మన్ చేస్తానంటే కూడా ఎమ్మెల్యే అడ్డుపడ్డాడని అన్నారు. ఇక ఆయన తనను ఏ రకంగా కూడా రాజకీయంగా ఎదగనీయడని, తాను ఉద్యమం నుంచి కొనసాగిన పార్టీ చందర్ విధానాల ఫలితంగా బిఆర్ఎస్ పార్టీని వీడిపోయినట్లు ఆవేదనతో చెప్పారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్పొరేటర్లు బొంతల రాజేష్, మహంకాళి స్వామి, ముస్తాఫా, పెద్దెల్లి ప్రకాష్, కాల్వ లింగస్వామి, మాదరబోయిన రవి కుమార్, టి.యుగేంధర్, బంద రమేష్ రెడ్డి తదితరులున్నారు.

# కెసిఆర్ మాయ మాటలు నమ్మి మరోసారి మోసపోవద్దు

**- బీఎస్పీ ఇన్‌ఛార్జి గోలివాడ ప్రసన్న కుమార్**

గోదావరిఖని, ప్రభాతవార్త.

టిఆర్ఎస్-బిఆర్ఎస్ పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ మాయ మాటలు నమ్మి మరోసారి మోసపోవద్దని బిఎస్పీ పార్టీ రామగుండం ఇన్‌ఛార్జి గోలివాడ ప్రసన్న కుమార్ ప్రజలను కోరారు. రాష్ట్రంలో అధికారం చేపట్టిన కెసిఆర్ అనేక హామీలను విస్మరించాడని, గడిచిన తొమ్మిది సంవత్సరాలుగా తెలంగాణ ప్రజలను చెవిలో పువ్వులు పెట్టి మోసం చేస్తున్నారని ఆయన క్యాబేజీ పువ్వులు చెవిలో పెట్టుకుంటూ తీవ్రంగా విమర్శించారు. గత రెండు పర్యాయాలు అధికారంలో ఉన్న కెసిఆర్ మరోసారి అధికారంలోకి వస్తేనే ఎందుకు రూ.400 రూపాయలకు గ్యాస్ సిలిండర్ ఇవ్వాలని, ఇప్పుడు కెసిఆర్ ముఖ్యమంత్రి కాదా అని, ఎందుకు 1200 రూపాయలు తీసుకుంటారని అన్నారు. అలాగే గెలుపొందిన తరువాత పెన్షన్లు పెంచడం ఎందు కని, ఇప్పుడు ఇవ్వడం లేదు అని కెసిఆర్ మాయ చేస్తున్నారని అన్నారు. దళితులకు మూడు ఎకరాల భూమి ఏది, దళిత ముఖ్యమంత్రి ఎక్కడ అని ప్రజలు ప్రశ్నించాలని కోరారు. ఇంకా ఈ సమావేశంలో



దేవనూరి సంపత్ కుమార్, సిరికొండ సది, ఈదునూరి ధర్మ రాజు, గద్దల శ్రీనివాస్, జనగామ మల్లేష్, రమేష్ తదితరులున్నారు

# బిఆర్ఎస్ గెలుపు కోసం కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలి

**- బిఆర్ఎస్ నాయకుడు కౌశిక హరి**

పాలకుర్తి, ప్రభాతవార్త.



రామగుండం శాసన సభ్యుడు, బిఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్ గెలుపు కోసం కార్యకర్తలంతా పాలకుర్తి మండలంలో సమన్వయంతో పని చేయాలని కార్మిక నాయకుడు, బిఆర్ఎస్ నాయకుడు కౌశిక హరి అన్నారు. ఆదివారం ఈసాలత క్కళ్లపల్లిలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో కౌశిక హరి నాయకులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సమావే శానికి బిఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, గ్రామ శాఖ అధ్యక్షులు ఇతర నాయకులు పెద్ద సంఖ్యలో హాజర య్యారు. కోరుకంటి చందర్ ధోరణి ద్వారానే నియోజక వర్గానికి మేలు జరుగుతుందని, పాలకుర్తి మండలానికి అభివృద్ధి ఉంటుందని ఆయన అభిప్రాయ పడ్డారు. నాయకుల మధ్య ఉన్న చిన్న చిన్న మనస్పర్థాలను పక్కన బెట్టి సమన్వయంతో చందర్ గెలుపు కోసం అందరూ శ్రమించాలని ఆయన సూచించారు. తెరాసా ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను గ్రామ గ్రామాల్లో, ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించాలని, ఇటీవల కెసిఆర్ ప్రకటించిన మేనిఫెస్టోను కూడా ప్రజలకు వివరించాలని కౌశిక హరి సూచించారు. త్వరలోనే గ్రామాల వారీగా సమావేశాలు ఏర్పాటు చేసుకొని పక్కా ప్రణాళికతో చందర్ గెలుపు కోసం నాయకులు కష్టపడాలని కౌశిక హరి సూచించారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు ఇంజపురి నవీన్, వైస్ ఎంపిపి ఎర్రం స్వామి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు మల్లెత్తుల శ్రీనివాస్‌తోపాటు అన్ని గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు, నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# న్యూఇండియా పార్టీ విధి విధానాల సిద్ధాంత పత్రం విడుదల

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

యైటింక్లయిన్‌కాలనీ ప్రెస్‌భవన్‌లో మంగళవారం న్యూ ఇండియా పార్టీ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి పార్టీ విధి విధానాల సిద్ధాంత పత్రాన్ని విడుదల చేశారు. పార్టీ అభ్యర్థిగా తనను గుర్తించినందుకు ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షుడు, ఎన్నికల కమిటీకి రామగుండం నియోజక వర్గ అభ్యర్థి వేముల అశోక్ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ రూపొందించిన 15 పథకాలు సాధించి తీరుతామని, కొందరు అవగాహన లేని వారు ప్రజల నోటికాడి బుక్కను నేల పాలు చేసేలా మాట్లాడుతున్నారని, వారికి ఏమాత్రం అవగాహన లేదని, వారు, వారి పార్టీలు చేసిందేమీ లేదని అన్నారు. . సమావేశంలో నాయకులు డాక్టర్ జెవి రాజు, జనగామ లక్ష్మీనారాయణ, చాణిక్య యాదవ్,రణవేణి లక్ష్మణ్, నేరటి శంకర్ తదితరులున్నారు.

# పెద్దపల్లి వార్త

## కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శిగా పోగుల వీరారెడ్డి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శిగా పోగుల వీరారెడ్డి నియమితులయ్యారు. ఈమేరకు పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శిగా పోగుల వీరారెడ్డిని నియమిస్తూ మంగళవారం నియామకపు ఉత్తర్వులు అందజేశారు. కాంగ్రెస్ పార్టీ నియమావళిని పాటిస్తూ, క్రమశిక్షణ కలిగిన నాయకునిగా పార్టీ బలోపేతం కోసం పని చేయాలని ఆయనకు మక్కాన్‌సింగ్ సూచించారు.

## 19న పెద్దపల్లికి రాహుల్ గాంధీ రాక

**- ఎఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



ఈ నెల 19న పెద్దపల్లి జిల్లా కేంద్రానికి ఎఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ రానున్నారని కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటీ చైర్మన్, ఎఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్‌బాబు తెలిపారు. టిపిసిసి ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి కాంగ్రెస్ అభ్యర్థి చింతకుంట విజయ రమణా రావు ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అధ్యక్షతన మంగళవారం పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని ఆర్‌కె గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పెద్దపల్లి జిల్లా కేంద్రానికి ఈ నెల 19 గురువారం రోజున రాహుల్ గాంధీ వస్తున్న సందర్భంగా పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో సాయంత్రం 4గంటలకు బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని రామగుండం, మంథని, పెద్దపల్లి నియోజక వర్గాల నుంచి అధిక సంఖ్యలో ప్రజలు బహిరంగ సభకు తరలి రావాలని, విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం సభ ప్రాంగణాన్ని పరిశీలించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేలా ప్రతీ కార్యకర్త సైనికుడిలా పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ పార్లమెంట్ ఇన్‌ఛార్జి మోహన్ జోషి, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, యువకులు పాల్గొన్నారు.

తదితరులున్నారు.

## హుజురాబాద్ నుండి వైఎస్సార్ టిపి ఎమ్మెల్యే టికెట్ కు అభ్యర్థి దరఖాస్తు

వీణవంక, ప్రభాత వార్త:



హుజురాబాద్ నుండి తెలంగాణ వైఎస్ఆర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే టికెట్ కోసం వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామానికి కొర్ని ధర్మారెడ్డి మంగళవారం పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ అధికార ప్రతినిధి పిట్ల రామ్ రెడ్డి, ప్రచార కమిటి చైర్మన్ నీలం రమేష్ లకు దరఖాస్తు అందజేశారు.

# అభివృద్ధి చేశా... ఆశీర్వదించండి

**- చొప్పదండి తాజా మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**

రామడుగు ప్రభాతవార్త:



నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి తనకు మరోసారి ఓటు వేసి ఆశీర్వదించాలని చొప్పదండి నియోజక వర్గ తాజా మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ కోరారు. మండలంలోని రాంచంద్రాపూర్, చిప్పకుర్తి, గుండి, లక్ష్మీపూర్, వెంకట్రావుపల్లి గ్రామాలలో మంగళవారం బిఆర్ఎస్ అభ్యర్థి సుంకె రవిశంకర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా ప్రతి గ్రామంలో పని చేశానని సుంకె రవిశంకర్ అన్నారు. గతంలో స్థానికేతరులు ఎమ్మెల్యేలుగా గెలిచి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయలేకపోయారని ఎన్నికల ముందు ఎక్కడెక్కడ నుంచి వచ్చి నాయకులు కలబెల్లి మాటలు చెబుతారని వాటిని నమ్మి మనం మోసపోవద్దని సూచించారు. పార్టీలకు అతీతంగా అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తూ అసెంబ్లీ సమావేశాలకు తప్ప ఏనాడు నియోజక వర్గాన్ని దాటి హైద్రాబాదుకు కూడా వెళ్లలేదని అన్నారు. గతంలో సాగునీటి కోసం ఇబ్బందులు పడ్డ మండల రైతులు ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు జలాలతో రెండు పంటలు పండించుకొంటూ సంతోషంగా ఉన్నారని అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించిన బిఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టో రాష్ట్ర ప్రజలకు అన్ని వర్గాల వారికి వెలుగులు నింపేలా ఉందని అన్నారు. తెల్లరేషన్ కార్డు ఉన్న ప్రతి పేదింటికి కెసిఆర్ బీమా పథకం కింద ఐదు లక్షల రూపాయలు బీమా ఇవ్వడం ప్రతి కుటుంబానికిసన్నబియ్యం పంపిణీ, ప్రతి పేదింటి మహిళకు 400 రూపాయలకే గ్యాస్ సిలెండర్ సరఫరా చేస్తామని ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించడం పేదల పట్ల మహిళల పట్ల బిఆర్ఎస్ పార్టీకి ఉన్న చిత్తశుద్దికి నిదర్శనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు గ్రామాల సర్పంచ్లు, ఎంపిటిసిలు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## ఓటుహక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి

**- మున్సిపల్ కమీషనర్ పి. శాంతికుమార్**

చొప్పదండి ప్రభాతవార్త:



అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని మున్సిపల్ కమీషనర్ పి. శాంతికుమార్ అన్నారు. ఈ మేరకు మున్సిపల్ కార్యాలయంలో దుర్గాభవాని పట్టణ సమాఖ్య సంఘ సభ్యులకు ఓటరుపై అవగాహన కార్యక్రమం నిర్వహించగా వారు పాల్గొని మాట్లాడారు. ఓటు లిస్టును సరిచూసుకోవాలని సూచించారు. నవంబర్ 30న ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకునేలా సంఘ సభ్యులు కృషి చేయాలని సూచించారు. ఎలాంటి ప్రలోభాలకు గురికావద్దని ఏమైనా సందేహాలు ఉంటే 1950 టోల్ఫ్రీ నెంబరుకు ఫోన్ చేయాలని అన్నారు. అక్రమాలు జరిగితే సంబందిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ డి. ప్రశాంత్ కుమార్, మెప్మా ఎడిఎమ్సి కె. మానస, టిఎల్ఎఫ్బిలు, ఆర్పీలు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## చిత్తడిగా మండల విద్యాధికారి కార్యాలయం

**- పాముల బెడదతో భయాందోళనలు**

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి మండల కేంద్రంలోని మండల విద్యాధికారి కార్యాలయం చిత్తడిగా తయారైన పట్టించుకునేవారు కరువయ్యారు. మండల విద్యాధికారి కార్యాలయంలో ప్రభుత్వ ఉపాధ్యాయులకు పలు రకాలైన సమావేశాలను అధికారులు నిర్వహిస్తుంటారు. మండల విద్యాధికారి కార్యాలయం చుట్టూ పిచ్చి మొక్కలు, గడ్డి బారీగా పెరగడంతో నిత్యం పాములు తిరుగుతున్నాయి. కార్యాలయంలోకి కూడా పాములు రావడంతో అందులో పనిచేసే సిబ్బంది తీవ్ర భయాందోళనలకు గురి అవుతున్నారు. కార్యాలయం వెనుకవైపు ఉన్న మరుగుదొడ్ల వైపు వెళ్లి వాటిని వినియోగించుకోవలన్నా వారు తీవ్ర భయాందోళనలకు ఇబ్బందులకు గురి అవుతున్నారు. బాత్రుములలో కూడా పాములు తిరుగుతుండడంతో ఆటువైపు వెళ్లాలంటే జంకుతున్నారు. సిబ్బంది బాత్రులను వినియోగించుకోవాలంటే అటువైపు వెళ్లాలంటేనే పాముల బెడదతో ఇతర ప్రదేశాలకు వెళ్లవల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. అధికారులు గాని, ప్రజా ప్రతినిధులు గాని తక్షణమే స్పందించి మండల విద్యాధికారి కార్యాలయ ప్రాంగణమంతా చిత్తడి లేకుండా పిచ్చిమొక్కలు గడ్డిని తొలగించి ప్రహారి చుట్టూ రంధ్రాలు లేకుండా మూసివేస్తే పాముల బెడద నుండి భయం వీడవచ్చునని సిబ్బంది పేర్కొంటున్నారు. తక్షణమే స్పందించాలని కోరుతున్నారు.

## ఈనెల 20న సామూహిక అక్షరాబ్యాసాలు

**- ప్రధానార్చకులు సింహచలం జగన్మోహన్స్వామి**

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో ఈనెల 20న సామూహిక అక్షరాబ్యాసాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు సింహచలం జగన్మోహన్స్వామి, శ్రీ బాష్యం నవ్యకుమార్లు తెలిపారు. దేవి నవరాత్రులలో భాగంగా జ్ఞాన సరస్వతి ఆలయంలో 9 రోజులు అమ్మవారి అలంకారములు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలంకరణలో భాగంగా ఈనెల 20న జ్ఞాన సరస్వతి అమ్మవారి మూల నక్షత్రం ఉన్నందున అక్షరాభ్యాసాలను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. చొప్పదండిలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో దేవి నవరాత్రులలో భాగంగా బాసర తరహాలో రోజువారి ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 20న నిర్వహించే సామూహిక అక్షరాబ్యాసాలను నిర్వహించుకుని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని కోరారు. దేవి నవరాత్రులలో భాగంగా జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులు ఆలయంలో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రోజు సాయంత్రం నిర్వహించే పూజ కార్యక్రమాల అనంతరం అల్పాహారం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

## వెంకటేశ్వర్రావు భౌతికకాయానికి ఎమ్మెల్యే నివాళులు

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణానికి చెందిన సీనియర్ నాయకులు తాండ్రియాల వెంకటేశ్వర్రావు మృతి చెందగా, ఆయన భౌతికకాయానికి కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్రావు పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట బీఆర్ఎస్ అన్నం అనీల్, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు చీటి వెంకట్రావ్లున్నారు.



# చొప్పదండి వార్త

## గ్రామాలలో బిజెపి అభ్యర్థి బొడిగె శోభ పర్యటన

గంగాధర ప్రభాతవార్త:



మండల పరిధిలోని ర్యాలపల్లి, కొట్ల నర్సింహులపల్లి, ముప్పిడిపల్లి గ్రామాలలో బిజెపి పార్టీ అభ్యర్థి బొడిగె శోభ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. గ్రామాలలో పర్యటించి ఓట్లకు అభ్యర్థించారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే బిజెపి పార్టీని గెలిపించి తీరాలని కోరారు. బిజెపి పార్టీ అధికారంలోకి వస్తే అన్ని వర్గాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. వీరివెంట మండల బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎస్సి సెల్ ఉపాధ్యాక్షునిగా కడారి శంకర్

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కడారి శంకర్ కాంగ్రెస్ ఎస్సి సెల్ జిల్లా ఉపాధ్యాక్షునిగా నియామకం అయ్యారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇంచార్జీ మేడిపల్లి సత్యం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలని సూచించారు. పార్టీ రూపొందించిన గ్యారంటీలను దళితుల గడప గడపన వినిపించి పార్టీ గెలుపుకు కృషి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఎన్నికకు సహకరించిన వారికి కడారి శంకర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## వైఎస్ఆర్టిపి టికెట్ ఇవ్వాలని సత్యరాజ్వర్మ దరఖాస్తు

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి నియోజకవర్గ అసెంబ్లీ స్థానానికి వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అభ్యర్థిగా తనకు టికెట్టు కేటాయించాలని తడగొండ సత్యరాజ్ వర్మ అదిష్టానానికి దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు పార్టీ అభ్యున్నతి కోసం కృషి చేసానని అన్నారు. స్థానికుడైన తనకే పార్టీ టికెట్ కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిట్ట రాంరెడ్డి, కరీంనగర్ జిల్లా ఇంచార్జీ గుడెల్లి కవిత, రాష్ట్ర అధికార ప్రతినిధి అరె లింగారెడ్డి, నిలాం రమేష్లకు దరఖాస్తు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి నియోజకవర్గ అభ్యర్థులు జాడి ప్రేమ్సాగర్, ముల్కాల గంగాధర్, రాజేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

## దుర్గా మాతను దర్శించుకున్న జడ్పి మాజీ చైర్ పర్సన్

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో యువ చైతన్య యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాతను మాజీ జడ్పి చైర్ పర్సన్, బిజెపి రాష్ట్ర నాయకురాలు తుల ఉమ మంగళవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. దేవీ నవరాత్రుత్సవాల్లో భాగంగా దుర్గామాత అన్నపూర్ణ దేవీ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. మాజీ ఎంపిపి చిలుక పెంటయ్య, నాయకులు మొకిలే విజేందర్, హన్మయ్య చారి తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో తీపి రెడ్డి మనోహర్ రెడ్డి, పందిరి శ్రీను, చింతలపల్లి మునీందర్ రెడ్డి, మ్యాకల రాజు, సంతోష్ రెడ్డి, తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత వద్ద భక్తులకు అన్నదానం

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో యువ చైతన్య యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపం వద్ద భక్తులకు ఇదే గ్రామానికి చెందిన చింతలపల్లి మునీందర్ రెడ్డి పద్మ దంపతులు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. దేవీ నవరాత్రుత్సవాల్లో భాగంగా దుర్గామాత వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## దుర్గమాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

**- జడ్పిటిసి కుమార్**

చందుర్తి, ప్రభాతవార్త.



దుర్గామాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని చందుర్తి జడ్పిటిసి సభ్యులు నాగం కుమార్ అన్నారు. చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో యువ చైతన్య యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాతకు నాగం కుమార్ మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుర్గామాత ఆశీస్సులు గ్రామ ప్రజలందరికీ ఉండాలని భగవంతున్ని కోరారు. ఈ సందర్భంగా జడ్పిటిసిని అమ్మవారి కండువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు న్యాత నవీన్, నాయకులు గంప పవన్, తాళ్లపల్లి కాశీనాథ్, చింతలపల్లి సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కారు దిగి చేయ్యి పట్టుకున్నారు..

తిమ్మాపూర్,ప్రభాత వార్త:



తిమ్మాపూర్ మండలం పోలంపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలు వివిధ కుల సంఘాల నాయకులు మంగళవారం కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ ,యంపీటీసీ బండారి రమేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండు వాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా కవ్వంపల్లి మాట్లా డుతూ కాంగ్రెస్ పార్టీ మాట యిస్తే తప్పదన్నారు. రానున్న ఎన్నికల్లో మానకొండూర్‌లో గెలిచేది కాంగ్రెస్ పార్టీ అని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్య క్రమంలో మండల అధ్యక్షులు మోరపల్లి రమణారెడ్డి,ఎల్కపల్లి సంపత్ అశీక్‌పాషా, బుదిగే సంపత్,గుంటిమల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు, భక్తులకు అన్నదానం

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండల కేంద్రంలోని శివాలయంలో నెలకొల్పిన దుర్గామత అమ్మవారి మండపంలో మంగళవారం రోజున ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి, పలువురు భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా భక్తులకు మ్యాన మహేందర్-కవిత దంపతులు అన్నదానం చేశారు. గత మూడు సంవత్సరాలుగా దంపతులు అన్నదానం చేయడం పట్ల భక్తులు, దుర్గామాత కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించి ఘనంగా సన్మానించారు. మండపంలో 21మంది ప్రత్యేక మాలధారణ ధరించిన స్వాములు నిత్యం ప్రత్యేక పూజలతో బాటు భజనా కార్యక్రమాలు నిర్వహిస్తూ భక్తిని చాటుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ముక్కెర పద్మ-సదానందం, మాజీ వైస్ ఎంపిపి ఆకవరం భవాని, అర్చకులు ఆకవరంమఠం శివప్రసాద్, చిటుమల్ల రవీందర్, గద్దం రాంరెడ్డి, ఉల్లెంగుల సదానందం, ఆకవరం సాయి, ఉల్లెంగుల శ్రీకాంత్, గూడెం చంద్రశేఖర్, కోనేటి అజేయ్, సింగపురం శివమణి, శశి సాయి, ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత మండపం వద్ద అన్నదానం

బీబీనగర్, అక్టోబర్ 17 ప్రభాతవార్త

బీబీనగర్ మండల కేంద్రంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ ప్రాంగణంలో దుర్గామాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి ఉత్సవ విగ్రహానికి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నపూర్ణాదేవి అలంకరణలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జెడ్పీటిసి గోళి ప్రణీత పింగల్‌రెడ్డి ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. వేడుకల్లో రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు బొక్క జైపాల్‌రెడ్డి, సర్పంచు మల్లగారి భాగ్యలక్ష్మి శ్రీనివాస్‌గుప్తా, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాసులు, బిఆర్ఎస్ నాయకులు, ఉత్సవ కమిటీ ప్రతినిధులు తదితరులున్నారు.



# వేములవాడ వార్త

## చంద్రఘంట అలంకారంలో అమ్మవారు

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా 3వ రోజు చంద్ర ఘంట అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం ఆలయంలో అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. దేవీ నవరాత్రుత్సవాల్లో భాగంగా భక్తులు అమ్మవారిని దర్శించుకొని కుంకుమ పూజలు చేసుకున్నారు. సాయంత్రం అశ్వ వాహనంపై అమ్మవారి పెద్ద సేవ ఊరేగించారు.

## పోలీసుల అదుపులో దొంగలు

చందుర్తి, ప్రభాతవార్త.

ఇటీవల చందుర్తి మండలంలో మల్యాల, గోస్కులపల్లి, నర్సింగాపూర్ గ్రామాల్లో దొంగతనానికి పాల్పడ్డ దొంగల ముఠాను చందుర్తి పోలీసులు అదుపులోకి తీసుకుంటున్నట్లు తెలిసింది. సిసి ఫుటేజ్ ఆధారంగా సిరిసిల్ల జిల్లాలో పోలీసులకు చిక్కినట్లు సమాచారం.

## ఎన్నికల అధికారి పర్యటన

పలు పోలింగ్ కేంద్రాల సందర్శన

కట్టంగూర్,అక్టోబర్ 17, ప్రభాతవార్త



సాధారణ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా నకిరేకల్ నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీ హేమంత్‌కేశవ్‌పాటిల్ మంగళవారం కట్టంగూర్, అయిటి పాముల పోలింగ్‌కేంద్రాలను సందర్శించారు.ఈసందర్భంగా ఆయా కేంద్రాల్లో ఉన్న మౌలిక వసతులను, సౌకర్యాలను పరిశీలించారు. అనంతరం సంబంధిత శాఖల సిబ్బందికి పలు సలహాలు, సూచనలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ దొంకెన స్వప్న, ఎంపిడిఓ పోరెండ్ల సునీత, ఎంపిఓ మహ్మద్ అథర్ ఫర్వేజ్, పంచాయతీ కార్యదర్శి వడ్డకొండ అశోక్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి ధాన్యం కొనుగోళ్లు : ఏపిఎం

కట్టంగూర్,అక్టోబర్ 17, ప్రభాతవార్త

మండలం పరిధిలో వరిధాన్యం కొనుగోళ్లను నేటి నుంచి ప్రారంభించనున్నట్లు ఏపిఎం చౌగోని వినోద ఒక ప్రకటనలో తెలిపారు. ఈమేరకు ఆమె వివరాలను వెల్లడిస్తూ కొనుగోలు కేంద్రాల ప్రారంభించేందుకు జాయింట్ కలెక్టర్ హాజరుకానున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో ఆయా కేంద్రాల నిర్వాహకులు సకాలంలో అందుబాటులో ఉండాలని వినోద సూచించారు.

## మునుకుంట్లలో ఘనంగా దుర్గామాత ఉత్సవాలు

కట్టంగూర్,అక్టోబర్ 17, ప్రభాతవార్త



మండలంలోని మునుకుంట్లలో వివేకానంద యూత్ ఆధ్వర్యంలో అమ్మవారి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు.శ్రీదుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో మూడవ రోజు అమ్మవారు శ్రీ అన్నపూర్ణ దేవికి విగ్రహ దాత బొడ్డుపల్లి శ్రీరామ్, మంజుల కుటుంబ సమేతంగా పూజ నిర్వహించారు

# ప్యాకేజీలు ఇచ్చి పార్టీలో చేర్చుకునే సంస్కృతి మాది కాదు మీది

## కాంగ్రెస్ ఎస్సీసెల్ అధ్యక్షుడు సత్యం

మంథని - ప్రభాతవార్త

ప్యాకేజీలు ఇచ్చి పార్టీలో చేర్చుకునే సంస్కృతి కాంగ్రెస్ పార్టీదికాదని అది బిఆర్ఎస్ పార్టీకి వెన్నతో పెట్టిన విద్యఅని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షుడు మంథని సత్యం, మండల అధ్యక్షుడు మంథని రాకేష్ అన్నారు. మంగళవారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల స మావేశంలో వారు వారు మా ట్లాడారు. బిఆర్ఎస్ పార్టీకి చెందిన మంథని ఎంపిపి ఇతర ప్ర జా ప్రతినిధులు ప్యాకేజీలు తీసుకుని కాంగ్రెస్ పార్టీలో చేరారని బిఆర్ఎస్ యూత్ అద్యక్షుడు కొండ రవిందర్ చేసిన వాఖ్యలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ మూలంగా పంట పోలాలు ఎన్నో ఏండ్లుగా మునిగిపోతున్నా అధికార పార్టీ నాయకులు పట్టించుకోకపోవటంతో బ్యాక్‌వాటర్ రైతుల సమస్యలను ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు పరిష్కరిస్తారనే న మ్మ కంతో తాము కాం గ్రెస్ పార్టీలోచేరుతున్నామని వారుస్పష్టంగా తెలిపారన్నారు. బిఆర్ఎస్ పార్టీ కన్నా కాంగ్రెస్ పార్టీపైననే తమకు నమ్మకం ఉందని వారు స్పష్టం చేసిన



విషయాన్ని గుర్తు చేశారు. మరోసారి అవగాహన లేకుండా ఆరోపణలు చేయవద్దని వారు పేర్కొన్నారు.. ఈ సమావేశంలో వార్డు సభ్యుల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఎడ్ల మదూకర్, నాయకులు మంథని సమ్మయ్య, తోకల మల్లేష్, ఆర్ల నారాయణ, మడిపల్లి సూర్య, సాగర్, రొడ్డ రాజేశ్వర్‌రావు, అక్కపాక సదయ్య, రాదారపు నితీష్ , అక్కపాక రమేష్ పాల్గొన్నారు.

---

# ఆచరణసాధ్యం కాని పథకాలతో కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో

మంథని - ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ ఆచరణ సాధ్యం కాని పథకాలతో మ్యానిఫెస్టోను ప్రకటించిందని దీనిని ప్రజలు నమ్మేపరిస్థితిలో లేరని ప్రజల అవసరాలనుగురించి బిఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రకటించిందని బిఆర్ఎస్ మంథని అభ్యర్థి పుట్ట మధూకర్ అన్నారు. మంగళవారం పట్టణంలోని రాజగృహాలో బిఆర్ఎస్ మ్యానిఫెస్టో ప్రతులను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నాకటలో మోసపూరిత హామిలతో అక్కడిప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని కాంగ్రెస్ పార్టీ బిసిలను అణగదొక్కేవిధంగా కుట్రలు చేస్తుందన్నారు. 50ఏండ్లు కాంగ్రెస్‌పార్టీకి సవచేసిన పొన్నాల లక్ష్మయ్యను ఎంతో అవమానించి కాంగ్రెస్ పార్టీనుండి గెంటేశారన్నారు. కాంగ్రెస్ పార్టీలో మున్నూరు కాపుల ఎదుగుదలను తట్టుకోలేదన్నారు. ఎన్నికలు రాగానే కాంగ్రెస్ నాయకులు డబ్బుల సంచులతో ఓట్లను కొనుగోలుచేసేందుకు కుట్రలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. బిఆర్ఎస్ పార్టీ ప్రజల క్షేమాన్ని ఆలోచించి వారి అవసరాలను గుర్తించి ప్రజా ఆమోదయోగ్యమైన మ్యానిఫెస్టోను విడుదల చేశారని ఆయన అన్నారు. మ్యానిఫెస్టోలో పొందుపర్చిన ప్రతి పథకం ప్రజలకు ఉపయోగ పడేదని అన్నారు. తెల్లరేషన్ కార్డుదారుడు మరణిస్తే వారం రోజుల్లో వారికి రూ.5లక్షల భీమా అందించటం జరుగుతుందన్నారు. అదేవిధంగా రూ.400గ్యాస్ సిలెండర్‌ను దివ్యాంగులకు రూ.6వేల వరకు పెన్షన్ పెంపు, సౌభాగ్యలక్ష్మిపేరుతో ప్రతి మహిళకు రూ.3వేలు అదేవిధంగా రూ.15లక్షల వరకు ఆరోగ్య శ్రీ పథకం అమలు చేయనున్నదని ఆయన అన్నారు. బిఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోను ప్రకటిస్తే తమ పథకాలను కాపీ



కొట్టారని మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు ఆత్మవిమర్శ చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న సమయంలో పెన్షన్‌ను ఎందుకు పెంచలేదన్నారు. ఆచరణ సాధ్యమైన పథకాలనే కెసిఆర్ ప్రకటించారన్నారు. మంథని ప్రాంత అభివృద్ధి కోసం తాను నిరంతరం కృషిచేస్తానని ఆయన అన్నారు. రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జడ్పీ చైర్మన్ జక్కు శ్రీహార్షిణి, మంథని సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎక్కటి అనంతరెడ్డి, మండల పార్టీ అద్యక్షుడు ఏగోలపు శంకర్‌గౌడ్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

---

# డిసిసి జిల్లా కార్యదర్శి రమేష్‌ను సన్మానించి ఎమ్మెల్యే

కమాన్‌పూర్ - ప్రభాతవార్త

జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా కమాన్‌పూర్ మండలం జూలపల్లి గ్రామానికి చెందిన అడెపు రమేష్ నియమితులు కాగా మంగళవారం మంథనిలో ఏఐసిసి కార్యదర్శి ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు రమేష్ సన్మానించారు. పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో జరిగిన కార్యక్రమంలో రమేష్‌ను శాలువతో సన్మానించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కమాన్‌పూర్ మండలంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన మ్యానిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ విజయం కోసం కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కమాన్‌పూర్ మండల కాంగ్రెస్‌పార్టీ అద్యక్షుడు వైనాల రాజు, జిల్లా కిసాన్‌సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు



# నియోజకవర్గ యూత్‌కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా లల్లు

కమాన్‌పూర్ - ప్రభాతవార్త



మంథని నియోజకవర్గం యూత్‌కాంగ్రెస్ ప్రధానకార్యదర్శిగా కమాన్‌పూర్ మండలానికి చెందిన యూసుఫ్ లల్లు నియమిస్తూ నియోజకవర్గం యూత్ కాం గ్రెస్ అధ్యక్షుడు బర్ల శ్రీనివాస్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ఆయన కు నియామాక ఉత్తర్వులను అందించారు. ఈ సందర్భంగా లల్లు మాట్లాడుతూ తనను నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శిగా నియమించినందుకు జిల్లా యూత్ కాం గ్రెస్ అద్యక్షుడు జెమిని గౌడ్, నియోజకవర్గం అద్యక్షుడు బర్ల శ్రీనివాస్, సహాకరించిన ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

---

# జిల్లా కమిటీలో చోటు దక్కినవారిని సన్మానించి ఏఐసిసి కార్యదర్శి

మంథని రూరల్ - ప్రభాతవార్త



ఇటీవల ప్రకటించిన జిల్లా కాంగ్రెస్ కమిటీలో చోటు దక్కించుకున్న పలువురు నాయకులను మంగళవారం ఏఐసిసి కార్యదర్శి మంథని ఎమ్మెల్యే శ్రీదర్‌బాబు ఆయన నివాసంలో సన్మానించారు. మండల ప్రచార కన్వీనర్ ఓడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షునిగా నియమితులైన ఆరెందగ్రామానికి చెందిన నూకల బానయ్య, జిల్లా ప్రధానకార్యదర్శులుగా నియమితులైన జనగామ నర్సింగరావు, కుడుదుల వెంకన్న, జిల్లా అధికార ప్రతినిధి వేల్పుల పోచం, అదేవిధంగా జిల్లా కార్యదర్శిగా నియమితులైన గుంజపడుగు గ్రామానికి చెందిన ఊదరి శంకర్‌లను శ్రీధర్‌బాబు శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో అందరు కలసికట్టుగా కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కృషిచేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అద్యక్షుడు అయిలి ప్రసాద్, ఎంపిపి కొండ శంకర్, జిల్లా కిసాన్‌సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డితో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# శాత్రాజుపల్లి గ్రామ సమస్యలన్ని పరిష్కరిస్తాం

మంథని - ప్రభాతవార్త

మంథని డివిజన్‌లోని ముత్తారం మండలంలోని శాత్రాజు పల్లి గ్రామ ప్రజల సమస్యలను పరిష్కరించే విధంగా తాము అన్ని విధాలుగా చర్యలు



తీసుకుంటామని వచ్చేది కాం గ్రెస్ ప్రభుత్వమేనని శాత్రాజుపల్లి గతంలోలాగానే ముత్తారం మండలంలో ఉండేవిధంగా చూస్తామని ఏఐసిసి కార్యదర్శి మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు అన్నారు. మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో శాత్రాజుపల్లి గ్రామానికి చెందిన మహిళలు మండల పార్టీ అధ్యక్షుడు బాలాజీ, మాజీజడ్పీటీసీ చొప్పరి సదానందం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు వారికి పార్టీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శాత్రాజు పల్లి గ్రామప్రజలు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే వాటిని పరిష్కరిస్తామన్నారు. వీరితో పాటు మంథని మండలం ఎక్లాస్‌పూర్, గాజులపల్లి, లక్కేపూర్, చిన్నఓదాల, అడవిసోమన్‌పల్లి, సీతంపల్లి, ఖమ్మంపల్లి గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మంథని మండల అధ్యక్షుడు అయిలి ప్రసాద్, జిల్లా కిసాన్‌సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి, మండల ప్రచార కన్వీనర్ ఒడ్నాల శ్రీనివాస్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన పోలీసులు

కమాన్‌పూర్ - ప్రభాతవార్త

కమాన్‌పూర్ మండలంలోని గ్రామాల్లో ఏరాప్టు చేసిన పోలింగ్ కేంద్రాలను మంగళవారం గోదావరిఖని టూటౌన్ సిఐ వేణుగోపాల్, కమాన్‌పూర్ ఎస్సై బేతి రాములు రెవెన్యూ సిబ్బందితో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ ప్రక్రియ నిర్వాహణత పాటు వసతుల కల్పనలకు సంబంధించిన పరిస్థితులను పర్యవేక్షించారు.



# తొమ్మిది ఏళ్లలో బిఆర్ఎస్ ముస్లింలకు చేసింది ఏమీ లేదు

## - బిజెపి, చందర్ ఎజెండా ఒక్కటే

గోదావరిఖని, ప్రభాతవార్త.

తొమ్మిదేళ్ల కాలంలో టిఆర్ఎస్ పార్టీ ముస్లిం, మైనారిటీలకు చేసిందేమీ లేదని కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు యాకుబ్ పాషా ఆరోపించారు. మంగళవారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రామగుండంలో ఎమ్మెల్యే చందర్ ఇప్పటి వరకు తమ సంక్షేమానికి ఎలాంటి నిధులను కేటాయించలేదని, ఏనాడు పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సమీపంలోని షాదిఖానాను గతంలో రూ.25లక్షలతో తాము ప్రారంభించామని, అప్పటి నుంచి టిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా నిధులు మంజూరు చేయలేదని ఆక్షేపించారు. ఈ విషయంపై బిఆర్ఎస్ నాయకులు నిధులు కేటాయించామని అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ హయాంలోనే మైనారిటీ కళాశాలను ఏర్పాటు చేసి, రెండు కోర్సులు ప్రారంభించామని, కనీసం మరిన్ని కోర్సులు కూడా ఎమ్మెల్యే ఏర్పాటు చేయలేకపోయారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో నాలుగు శాతం రిజర్వేషన్ ఉన్నప్పటికీ అనేక మంది లబ్ది చేకూరిందని, ఇప్పుడు 12శాతం ఉన్నప్పటికీ ఎలాంటి ప్రయోజనం చేకూరలేదని వాపోయారు. ఎమ్మెల్యే ముస్లింలను అణగదొక్కే ప్రయత్నం చేశారని, ఈ ప్రాంతంలో ఏ ఒక్క ముస్లిం నాయకుడికి కూడా నామినేటెడ్ పోస్టు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. త్వరలో మరికొందరు మైనారిటీ నాయకులు టిఆర్ఎస్ నుంచి తమ పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. బిజెపి, రామగుండం ఎమ్మెల్యే జెండా ఒక్కటేనని, ముస్లింలకు వ్యతిరేకంగా పరిపాలన సాగించారని దుయ్యబట్టారు. రానున్న ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని విజ్ఞప్తి చేశారు. విలేకరుల సమావేశంలో నజీముద్దీన్, హఫీజ్, ఫజల్ పాల్గొన్నారు.

# మూడు వందల మంది కాంగ్రెస్ పార్టీలో చేరిక

## సర్పంచ్, ఎంపిటిసితో సహా - పార్టీలోకి ఆహ్వానించిన రామగుండం అభ్యర్థి రాజ్‌ఠాకూర్

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం నియోజక వర్గంలోని ఎల్కలపల్లి గ్రామానికి చెందిన గ్రామ సర్పంచ్, ఇతర ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరందరినీ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, రామగుండం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మంగళవారం మధ్యాహ్నం గోదావరిఖనిలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో ఈ కార్యక్రమం జరిగింది. పాలకుర్తి మండలం ఎల్కలపల్లి గ్రామ సర్పంచ్ చిట్టబోయిన స్వరూప ఆమె భర్త చిట్టబోయిన రాజ్‌కుమార్, ఎల్కలపల్లి ఎంపిటిసి పాలడుగుల సతీష్, ఉప సర్పంచ్ మాజీ 14వ డివిజన్ కార్పొరేటర్ కందుల సతీష్, ఆడెపు రాజేశం కాంగ్రె అభ్యర్థి రాజ్‌ఠాకూర్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మున్సిపల్ కార్పొరేటర్లు మహంకాళి స్వామి, బొంల రాజేష్, ముస్తాఫా, పెద్దెల్లి ప్రకాష్, కాల్వ లింగస్వామి, మాదరబోయిన రవి కుమార్, టి.యుగేంధర్, కటుకు ధనుంజయ తదితరులున్నారు.



# తెలంగాణలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

ముత్తారం, ప్రభాతవార్త.

మాయ మాటలు చెబుతూ ప్రజలను మోసం చేసిన బిఆర్ఎస్ పాలనపై తెలంగాణ ప్రజలు విసిగిపోయి ఉన్నారని, ఇక తెలంగాణలో మళ్లీ కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ఎన్నికల మేనిఫెస్టో చైర్మన్, ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. ముత్తారం మండలం పారుపల్లి, ఖమ్మంపల్లి, సీతంపల్లి, శాత్రాజులపల్లి గ్రామాలకు చెందిన 100 మంది బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు మంగళవారం మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సమక్షంలో మంథనిలోని ఆయన నివాసంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్ల పాలించిన బిఆర్ఎస్ కేవలం మాయ చెబుతూ ప్రజలను నేడు, రేపు అంటూ మభ్య పెడుతూ పాలనను వెల్లదీస్తూ వచ్చిందని అన్నారు. ఇక బిఆర్ఎస్ పార్టీకి తెలంగాణ ప్రజలు చరమ గీతం పాడుతారని అన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని, సోనియా గాంధీ ఇచ్చిన ఆరు గ్యారెంట్‌లకు ప్రజలు మద్దతు తెలుపుతున్నారని, ఇందుకే కాంగ్రెస్ పార్టీలో బిఆర్ఎస్, బిజెపిల నుంచి చేరుతున్నారని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, బిసి సెల్ మండల అధ్యక్షులు అల్లం కుమారస్వామి, ముత్తారం మండల సోషల్ మీడియా కన్వీనర్ కోల విజయ్ గౌడ్, యువజన ఉపాధ్యక్షుడు బోడ రత్నాకర్, నాయకులు గాదం శ్రీనివాస్, సీతంపేట మాజీ సర్పంచ్ గంగుల రాజలింగు, నాయకులు బగ్గని శ్రీనివాస్, అల్లం నరేష్, రావుల కుమార్, ఇరుగురాల్ల రాయమల్లు, కన్నూరి బాపు, లింగం రామయ్య తదితరులున్నారు.



# కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శులుగా చంద్రశేఖర్, శ్రీనివాస్ రెడ్డి

గోదావరిఖని, ప్రభాతవార్త.

కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శులుగా గద్దం చంద్రశేఖర్, కుందూర్ శ్రీనివాస్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు వారిని నియమిస్తూ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ నియామకపు ఉత్తర్వులు అందజేశారు. కాంగ్రెస్ పార్టీ నియమావళిని పాటిస్తూ, క్రమశిక్షణ కలిగిన కార్యకర్తలుగా కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో బొంతల రాజేష్, సనా ఫక్రుద్దీన్ తదితరులున్నారు.



# మహాలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే

మంథని - ప్రభాతవార్త



దేవీనవరాత్రి ఉత్సవాల సందర్భంగా మంథని పట్టణంలోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవాలయంలో మంగళవారం ఏఐసిసి కార్యదర్శి ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంథని నియోజకవర్గం ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆయన అన్నారు. అనంతరం దేవాలయం చైర్మన్ మార్కాక చంద్రకళ రమేష్ ఎమ్మెల్యే శ్రీధర్‌బాబును సన్మానించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు శశిభూషణ్‌కాచే, డిసిసి అధికార ప్రతినిధి ఇనుముల సతీష్, మాచిడి రవితేజగౌడ్, మంథని సత్యం,పేరవేన లింగయ్యయాదవ్, గోటికార్ కిషన్, పర్శవేన మోహన్, చొప్పకట్ల హన్మంతరావు తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ నేషనల్ అవార్డు అందుకున్న బీనవేని రవి గౌడ్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ నేషనల్ అవార్డు బీనవేని రవి గౌడ్ అందుకున్నారు. ఈ నెల 15న న్యూఢిల్లీలో జరిగిన ఆల్ ఇండియా బహుజన రైటర్స్ 4వ నేషనల్ కాన్ఫరెన్స్‌లో బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ, జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ యు.సుబ్రమనియన్ చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. అవార్డు అందజేసిన వారితోపాటు ఢిల్లీ రాష్ట్ర అధ్యక్షులు మాన్వీర్ సింగ్ పర్చా, నేషనల్ కో ఆర్డినేటర్ డాక్టర్ ఎం.విజయలలిత, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎంఎం.గౌతం, జిల్లా అధ్యక్షులు పానుగంటి రాజలింగం ఉన్నారు.

# రాష్ట్ర స్థాయి పోటీల్లో పెద్దపల్లి జట్టు

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఈ నెల 15, 16 తేదీలలో వరంగల్ జిల్లా కాకతీయ యూనివర్సిటీ మైదానంలో జరి గిన పదవ మహిళల సీనియర్ రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీల్లో టిఎస్ఆర్ఎస్ నేరెళ్ల విద్యార్థులు పాల్గొన్నారు. గత రెండు రోజుల పాటు జరిగిన పోటీలలో ప్రతిభ కన బరిచినట్లు జిల్లా కార్య నిర్వహణ కార్యదర్శి బాషబోయిన వాసు తెలిపారు.

# అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన అనిల్ రెడ్డి, సునీల్ రెడ్డి

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండల కేంద్రంలో దేవీ నవరాత్రుత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన అమ్మవారి మండపం వద్ద బిజెపి మంథని అసెంబ్లీ ప్రభారీ అనిల్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మంథని నియోజక వర్గ ఇన్‌ఛార్జి చంద్రుపట్ల సునీల్ రెడ్డి పాల్గొని మంగళవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారి వెంట బిజెపి మండల అధ్యక్షుడు పెయ్యల కుమార్, దుర్గామాత భక్తులు పాల్గొన్నారు.



# వేములవాడలో చల్మెడ గాలి బాగానే ఉంది




**- సిఎం కెసిఆర్ ఆసక్తికరమైన వ్యాఖ్యలు**

**వేములవాడ, ప్రభాతవార్త:** వేములవాడ నియోజక వర్గంలో చల్మెడ గాలి బాగానే ఉంది అంటూ సిఎం కెసిఆర్ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. మంగళవారం సిరిసిల్ల వేదికగా జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొన్న సిఎం కెసిఆర్ మాట్లాడుతుండగా, వేములవాడ నియోజక వర్గ నాయకులు, యువకులు, అభిమానులు చల్మెడ గురించి మాట్లాడాలని సిఎం కెసిఆర్‌ను కోరారు. వెంటనే స్పందించిన సిఎం కెసిఆర్ మాట్లాడుతూ వేములవాడలో చల్మెడ లక్ష్మీనర్సింహా రావు గాలి బాగానే ఉందంటూ, ఆయన అభిమానులందరికీ అభినందనలు అని అన్నారు. రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి చల్మెడను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఇది ఇలా ఉండగా, సభలో పాల్గొన్న సిఎం కెసిఆర్‌కు లక్ష్మీనర్సింహా రావు రాజన్న కండువాను అందించారు. అనంతరం తిరిగి వెళ్తున్న సిఎం కెసిఆర్‌కు హెలిప్యాడ్ వద్ద టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావుతోపాటు ఇతర నాయకులతో కలిసి వీడ్కోలు పలికారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అర్థమయ్యేట్టు వివరించాలి

**- ప్రతిపక్ష కాంగ్రెస్ బద్నామ్ చేసే పనిలో ఉంటాయి**
**- అప్రమత్తంగా ఉండాలి-గెలుపు కోసం కృషి చేయాలి**
**- గులాబి పార్టీ శ్రేణులకు మంత్రి కొప్పుల ఈశ్వర్ పిలుపు**
**- గొల్లపల్లి బిఆర్ఎస్ పార్టీ,ప్రజా ప్రతినిధులు, నాయకుల సమన్వయ సమావేశంలో మంత్రి కొప్పుల ఈశ్వర్**



**గొల్లపల్లి,ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు అర్థమయ్యేటట్లుగా వివరించాలని,ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్ నాయకులు బద్నామ్ చేసే ప్రయత్నంలో ఉన్నారని,వారి మాటలను త్రిప్పి కొట్టాలని,గొల్లపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకుల సమావేశంలో ముఖ్య అతిథిగా మంత్రి కొప్పుల ఈశ్వర్ హాజరై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. స్థానిక ప్రజా ప్రతినిధులు,ప్రజల సహకారం లేనిదే గెలుపు ఉండదని, ఇందుకోసం అంత కలిసికట్టుగా ఉండాలని కోరారు. నియోజకవర్గంలో ప్రారంభించిన ప్రజా ఆశీర్వాద యాత్రకు మంచి స్పందన,ఆదరణ లభించిందని ఇతర గ్రామాల్లోనుయాత్ర చేపడుతామని చెప్పారు. నియోజకవర్గంలో ప్రభుత్వం చేపట్టిన పథకాలు ఇంటింటికి వివరిస్తామన్నారు. నియోజక వర్గానికి గడిచిన పదేళ్ల కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే ప్రజలు మరోసారి బిఆర్ఎస్‌కు పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని పార్టీ శ్రేణులు చెప్పారు.ప్రతిపక్ష పార్టీ నేతలు ఎన్ని హామీలు ఇచ్చిన నమ్మే స్థితిలో ప్రజలు లేరన్నారు.సమావేశంలో పాల్గొన్న పార్టీ శ్రేణులను మంత్రి పేరుపేరునా ఆప్యాయత పలుకరించి పార్టీ విజయానికి గ్రామ గ్రామాన విస్తృత ప్రచారం చేపట్టాలని మంత్రి కొప్పుల ఈశ్వర్ కోరారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ డా.చంద్రశేఖర్‌గౌడ్, మండల జెడ్పిటిసి జలేందర్,ఎంపిపి నక్క శంకరయ్య, వైస్ ఎంపిపి ఆవుల సత్యం,ప్యాక్స్ చైర్మన్లు డా.రాజసుమన్‌రావు, వెంకటమాధవరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కాంపెల్లి హనుమండ్లు, వైస్ చైర్మన్ కనుకుంట్ల లింగారెడ్డి,ఉపసర్పంచ్ మారం రాజశేఖర్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లం రమేష్,ప్రధాన కార్యదర్శులు మారంపెల్లి బాబు, చొటపల్లి తిరుపతి,జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు ఒరుగంటి అశోక్‌రావు, మండల బిఆర్ఎస్ పార్టీ కో ఆర్డినేటర్ బోయపోతు గంగాధర్,ప్యాక్స్ వైస్ చైర్మన్ నవ్వ తిరుపతి,యూత్ అధ్యక్షులు చెవుల రవీందర్,యూత్ కన్వీనర్ రామచందర్‌రెడ్డి, మాజీ ఎంపిపి చైర్మన్ ముస్కు లింగారెడ్డి, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు పాల్గొన్నారు.

# సబ్బండ వర్గాల ప్రజల ఆమోదం బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో

**- కెసిఆర్ హ్యాట్రిక్ సిఎం కావడం ఖాయం**
**- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్**



**గోదావరిఖని, ప్రభాతవార్త:** సిఎం కెసిఆర్ రూపొందించిన బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో సకల జనుల సంక్షేమ యోగ్యంగా ఉందని, ప్రజలందరూ సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారని రామగుండం ఎమ్మెల్యే, బిఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. గోదావరిఖని చౌరస్తాలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ మేనిఫెస్టో ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సిఎం కెసిఆర్ విడుదల చేసిన బిఆర్ఎస్ మేనిఫెస్టో సామాన్యుల సంక్షేమ మేనిఫెస్టో అని అన్నారు. ఈ మేనిఫెస్టోలో గత పథకాల కొనసాగింపుతోపాటు, వాటికి మరింత ఆర్థిక లబ్ధిని చేకూర్చుతూ కొత్త పథకాలను ప్రవేశ పెట్టారని అన్నారు. గత ప్రభుత్వాల హయాంలో రూ.200 ఉన్న ఆసరా పెన్షన్‌ను కెసిఆర్ ముఖ్యమంత్రిగా రూ.2016కు పెంచడం జరిగిందని, తిరిగి అధికారంలోకి రాగానే దశల వారీగా రూ.5016కు పెంచుతామని అన్నారు. అలాగే దివ్యాంగులకు పెన్షన్ ఇటీవల రూ.4016కు పెంచడం జరిగిందని, నూతన ప్రభుత్వ హయాంలో 6వేలకు పెంచుతామని అన్నారు. పంట పెట్టుబడి సాయం రైతు బంధు ప్రవేశ పెట్టింది కెసిఆరేనని, ప్రస్తుతం 10వేల రూపాయలున్న రైతు బంధును దశల వారీగా 16వేలకు పెంచుతామని అన్నారు. రాష్ట్రంలోని ఏ పేద కుటుంబం ఆకలికి అలమటించకూడదని, రేషన్ బియ్యంపై ఉన్న పరిమితిని ఎత్తివేసి ప్రతీ వ్యక్తికి ఆరు కిలోల బియ్యాన్ని అందజేయడం జరుగుతోందని, రేషన్ షాపుల ద్వారా సరఫరా అవుతున్న బియ్యం తినడానికి ఇబ్బందికరంగా ఉందని కొన్ని వర్గాల నుంచి వస్తున్న విజ్ఞప్తి మేరకు అన్నపూర్ణ పథకం ద్వారా రేషన్ కార్డుపై అందరికీ సన్న బియ్యం సరఫరా చేస్తామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇబ్బడి ముబ్బడిగా పెంచిన గ్యాస్ సిలిండర్ ధర ప్రస్తుతం వెయ్యి రూపాయలకు చేరుకుందని, పేద, మధ్య తరగతి కుటుంబాలను దృష్టిలో పెట్టుకొని అర్హులైన కుటుంబాలకు 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్‌ను అందజేస్తామని అన్నారు. తెల్ల రేషన్ కార్డు కలిగిన 93లక్షల కుటుంబాలకు కెసిఆర్ బీమా ప్రతీ ఇంటికి ధీమా పథకం కింద 5లక్షల రూపాయల ఉచిత బీమా సౌకర్యం కల్పిస్తామని అన్నారు. అర్హులైన పేద కుటుంబాల మహిళలకు సౌభాగ్య లక్ష్మి పథకం కింద నెలకు 3వేల రూపాయల జీవన భృతి అందజేస్తామని అన్నారు. సొంత ఇంటి జాగాలేని పేదలకు ఇండ్ల స్థలాలను సమకూరుస్తామని అన్నారు. 5లక్షల రూపాయలుగా ఉన్న ఆరోగ్య శ్రీ గరిష్ట పరిమితిని కెసిఆర్ ఆరోగ్య రక్ష పేరుతో 15లక్షలకు పెంచుతామని అన్నారు. అర్హులైన జర్నలిస్టులకు గ్యాస్ సిలిండర్, ఆరోగ్య రక్ష పథకాన్ని వర్తింపజేస్తామని అన్నారు. ఈ ప్రాంతంలో రూ.500 కోట్లతో మెడికల్ కళాశాల, రూ.30 కోట్లతో ఐటి పార్కు, ఇండస్ట్రియల్ పార్కు, రూ.26 కోట్లతో సీనియర్ సివిల్ జడ్జీ కోర్టుల సముదాయం, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, దాదాపు ఆరు దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న పెద్దంపేట, రాయదండి గ్రామాల రైతులకు కుర్దు కమ్మి భూములకు పట్టాలు, మైటింక్లయిన్‌కాలనీ, పోతన కాలనీ మధ్య బ్రిడ్జీ, కుందనపల్లి వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జీ, చౌరస్తాల సుందరీకరణ వంటి ఎన్నో అభివృద్ధి పనులను తన హయాంలో చేయడం జరిగిందని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో రామగుండం నగర మేయర్ డాక్టర్ బంగి అనిల కుమార్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మూల విజయారెడ్డి, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, టిబిజికెఎస్ నాయకులు కెంగర్ల మల్లయ్యతోపాటు మున్సిపల్ కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, వివిధ విభాగాలకు చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు.

## నవదుర్గా అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ కవిత



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల పట్టణ గోవింద్‌పల్లిలో శ్రీదుర్గా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నవదుర్గా పీఠ క్షేత్రంలో నవదుర్గా అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన భారత జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత.అనంతరం ఆమె మాట్లాడుతూ నవదుర్గా పీఠం క్షేత్రం చాలా బాగా ప్రోగ్రాం చేస్తారు.రాష్ట్రస్థాయిలో నవదుర్గ పేరు ఉంది.ఇంకా ముందు ముందు మంచి ప్రోగ్రాం చేయాలి అని ఆశించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్,జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్,లైబ్రరీ చైర్మన్ డాక్టర్ చంద్రశేఖర్‌గౌడ్,మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు గట్టుసతీష్, ప్రజాప్రతినిధులు, నాయకులు, భవానీ దీక్ష పరులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు వేసి ఆశీర్వదించండి

**- కాంగ్రెస్ గ్యారంటీ అమలు చేస్తాం - కాంగ్రెస్‌లో చేరిన నాయకపు గూడెం బిఆర్ఎస్ నాయకులు**
**- పార్టీ కండువా కప్పి,పార్టీలోకి ఆహ్వానించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి**



**సారంగాపూర్,ప్రభాతవార్త :** ఓటు వేసి ఆశీర్వదించండి కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని మాజీ మంత్రి పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి వెల్లడించారు.అనంతరం మంగళవారం సారంగాపూర్ మండలంలోని నాయకపు గూడెంకు చెందిన సుమారు 60 మంది గిరిజనులు బిఆర్ఎస్ పార్టీ నుండి పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరారు.ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.అనంతరం ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు అమలు చేయాలని అన్నారు.బలహీన వర్గాల జనాభా సుమారు 60 శాతం ఉంటే కేవలం 25 శాతం మాత్రమే రిజర్వేషన్ అమలు చేస్తుండడంతో అర్హులకు రిజర్వేషన్ అమలు చేస్తుండడంతో అర్హులకు రిజర్వేషన్ ఫలాలు అందడం లేదని,రాజ్యాంగ సవరణ చేపట్టి బిసి రిజర్వేషన్లు 25 శాతం నుండి 40 శాతం వరకు పెంచాలని,ఎస్సీలకు 18 శాతం,ఎస్టీలకు 12 శాతం పెంచాల్సిన అవసరం ఉందన్నారు.ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్‌తో ఉన్నత వర్గాల్లోని నిరుపేదలకు రిజర్వేషన్ అమలు ఫలాలు అందుతున్నాయని, జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ల అమలుకు కృషి చేయాలన్నారు.పోలీస్ ఉద్యోగాల భర్తీలో ఎస్టీలకు పూర్తిస్థాయిలో 6 శాతం రిజర్వేషన్ అమలు చేయడంతో ఉద్యోగం కోల్పోయారని గిరిజన యువతి మొర పెట్టుకోగా న్యాయం జరిగే వరకు యువతి వెంట ఉంటానని భరోసా ఇచ్చారన్నారు. నాయకపు గూడెం గ్రామ పంచాయతీ భవనం కాంగ్రెస్‌పార్టీ పాలనలో నిర్మించామని గుర్తు చేశారు.పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఊరికి పది డబుల్‌బెడ్‌రూం ఇల్లు అయినా నిర్మించారా అని ప్రశ్నించారు.పదేళ్ల క్రితం రూ.5 లక్షలు ఇస్తామని,ప్రస్తుతం మూడు లక్షలు ఇస్తే,ఇంటి నిర్మాణ ధరలు పెరుగుతున్నాయా తగ్గుతున్నాయా చెప్పాలన్నారు.నాయకపు గూడెంలో ఎన్ని ఇళ్లు నిర్మించారో ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ చెప్పాలన్నారు.ఇంటి నిర్మాణం కోసం కాగితం ఇవ్వడానికి నాలుగేళ్లు పట్టిందన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉగాదిలోపల రూ.5 లక్షలతో ఇళ్లు నిర్మించి ఇస్తామని,గృహలక్ష్మీ పథకం కింద ఎంపిక చేసిన లబ్దిదారులకు కూడా మరో రూ.2 లక్షలు ఇస్తామన్నారు.కాంగ్రెస్ గ్యారంటీ పథకాలను ఎలా అమలు చేస్తారని విమర్శించినోళ్లు పెన్షన్ రూ.6 వేలు ఎలా ఇస్తారో చెప్పాలన్నారు.పెన్షన్ 4000 తెరపైకి తీసుకువచ్చింది కాంగ్రెస్‌పార్టీ అని తెలిపారు.ప్రతి మహిళలకు 2500,సిలిండర్ రూ.500లకే అందిస్తామని అన్నారు.భీమన్న గుట్ట వద్ద తాగునీటి సౌకర్యాలు కల్పిస్తామని,కాంపౌండ్ నిర్మాణం పూర్తి చేస్తానని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి హామీ ఇచ్చారు.సారంగాపూర్ మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దేందుకు కొండ్ర మల్లారెడ్డి కృషి చేశారని, నాయకపు గూడెంను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామన్నారు. కళ్యాణలక్ష్మి పథకం రూ.1 లక్షతో పాటు తులం బంగారం ఇస్తామన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకాన్ని సోనియాగాంధీ రూపొందించి వ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొండ్ర రామచంద్రారెడ్డి, ఎంపిటిసి మనాల ప్రసన్నమాల, వెంకటరమణ, ఉరుమల్ల లక్ష్మారెడ్డి, కొక్కు గంగన్న, ఉపేందర్, తుకుంట్ల రాజేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.